
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 29, ఆగష్టు 2023 16



## ప్రభుత్వ లక్ష్యాలను ప్రణాళికబద్ధంగా పూర్తి చేయాలి

-ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి





2లో...



2లో..

## కాంగ్రెస్‌కు డిక్లరేషన్.. కలిసొచ్చేనా?



విస్తృత ప్రచారానికి కాంగ్రెస్ సమాయాత్తం

అధికారం చేజిక్కించుకునే దిశగా అడుగులు

కామ్రేడ్‌లతో పొత్తుకు కొనసాగుతున్న చర్చలు

ప్రభాతవార్త, సూర్యాపేట : కాంగ్రెస్ డిక్లరేషన్ అమలవుతుందా, జరగబోయే ఎన్నికల్లో ఈ డిక్లరేషన్ కాంగ్రెస్‌కు కలిసొస్తుందా అనేది వేచి చూడాలి. కర్ణాటకలో జరిగిన ఎన్నికల్లో ఇదే తరహాలో డిక్లరేషన్ ప్రకటించి కాంగ్రెస్ అధికారం చేపట్టిన సంగతి తెలిసిందే. తెలంగాణలో కూడా కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను అందరూ ఆహ్వానిస్తున్నప్పటికీ అప్పుల్లో కూరుకు పోయిన రాష్ట్రంలో పూర్తి స్థాయి అమలు జరుగుతుందా అనేది పలువురు మేధావులు, విద్యావంతులు ఆలోచిస్తున్నారు. ఐదు సంవత్సరాల కాలపరిమితికి ముందుగానే 12 అంశాలకు సరిపడా బడ్జెట్‌ను కేటాయిస్తామని డిక్లరేషన్‌లో పేర్కొనగా కాంగ్రెస్ అమలు చేయవచ్చనే అభిప్రాయం మరికొందరిలో ఏర్పడుతుంది. ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించనున్నట్లు డిక్లరేషన్‌లో పేర్కొన్నారు. అంబేద్కర్ అభయహస్తం కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ. 12 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నారు.



2లో...

## ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విన్నపాలను వెంటనే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు

సూర్యాపేట,ఆగస్టు 28,ప్రభాతవార్త; సోమవారం నూతన కలెక్టరేట్ సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏ వెంకట్రెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సిహెచ్ ప్రియాంకతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈరోజు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పలు భూ సమస్యలపై తహసిల్దార్, ఆర్డీవోలకు 35 దరఖాస్తులు వచ్చాయని మిగిలిన శాఖలకు 13 దరఖాస్తులు వచ్చాయని మొత్తం 48 దరఖాస్తులు ఈరోజు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అందజేశారని పేర్కొన్నారు. ముందుగా కలెక్టరేట్లో బయట నడవలేకుండా ఉన్నటువంటి వికలాంగుల వద్ద నుండి ముందుగా కలెక్టర్ స్వయంగా దరఖాస్తుల స్వీకరించారు. సంపద వనాల కోసం తాసిల్దార్లు ఇరిగేషన్ ల్యాండ్స్ నివేదికను

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహ స్వామి నిత్య కళ్యాణం



2లో...

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

-అదనపు కలెక్టర్ వీరారెడ్డి



భువనగిరి ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేటు సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 30 ఫిర్యాదులను స్వీకరించారు. ఇందులో రెవెన్యూ శాఖ 25, ఎస్సీ కార్పొరేషన్, జిల్లా పంచాయతీ శాఖ, మున్సిపల్ గ్రామీణాభివృద్ధి పొల్యూషన్ శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రాజు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

2లో...

## ఒంటరి మహిళలే టార్గెట్

- ఈ ఘరానా ఘనుడి ప్రవృత్తి
-మోసాల్లో ఆరితేరిన ఘనుడు
- ఒంటరి మహిళలను లోబరుచుకొని నగదు, నగలతో జల్సాలే ఇతని హాబీ

నల్లగొండటౌన్ ఆగస్ట్ 28 ప్రభాతవార్త

తెలిసిన ఒంటరి మహిళలను గుర్తించి అపహరించి లోబరుచుకొని వారి వద్ద నగదుతోపాటు జల్సాలు చేస్తూ తిరుగుతున్నాడు ఓ టక్కరి మోసగాడు. చేసేది గాంభీరం, ప్రవృత్తి మా త్రం మోసం చేయడం.. ఒంటరి మహిళలే అతని టార్గెట్. అతను హైద్రాబాద్‌లో ఒక అద్దె ఇంటికి అడ్డాగా ఏర్పాటు చేసుకొని ఒంటరి మహిళల వివరాలు సేకరించి వల విసురుతాడు. డబ్బులు గుంజుతాడు, ఆపై దీనికి అతను ఎంచుకున్న



2లో...

## కాంగ్రెస్‌కు డిక్లరేషన్ కలిసొచ్చేనా?

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టాలని కాంగ్రెస్ సవాలుగా తీసుకుంది. తెలంగాణ ఇచ్చి ప్రజల ఆకాంక్ష నెరవేర్చాం. కానీ అధికారంలోకి రావాలని చేసిన ప్రయత్నాలు రెండుసార్లు జరిగిన ఎన్నికల్లో ఫలించలేదు. ఈసారి మాత్రం కాంగ్రెస్ సర్వశక్తులు ఒడ్డుతుంది. ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ ఎన్నికల కదన రంగంలోకి దూకుతుంది. అధికారం చేపట్టాలని ఉవ్విళ్లూరుతుంది. ఈ క్రమంలో టీఆర్ఎస్‌తో తెగదెంపులు చేసుకున్న కామ్రేడ్స్‌ను దగ్గరకు తీసుకుంటుంది. వామపక్ష నాయకులతో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం చర్చలు జరుపుతుంది. రెండు పార్టీల మధ్య పొత్తు కుదరాలంటే వామపక్షాలు అడిగే నాలుగైదు సీట్లు ఇవ్వక తప్పదు. సీట్ల విషయ ంలో స్పష్టత వచ్చిన మీదటే పొత్తు ఖరారు అవుతుందని వామపక్ష నాయకులు చెబుతున్నారు. ఏమి జరగనుందో రెండు మూడు రోజుల్లో తేలనుంది. కమ్యూనిస్టులు మాత్రం అధికార పార్టీ పట్ల తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. బిఆర్ఎస్‌ను ఎన్నికల్లో ఓడించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో ఈ నెల 26న జరిగిన ప్రజా గర్జన సభలో కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించింది. ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే హాజరైన ఈ సభలో 12 అంశాలతో కూడిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో పేర్కొన్న అంశాలు ఆశాజనకంగా ఉన్నప్పటికీ అప్పులకుప్పగా మారిన తెలంగాణ రాష్ట్రంలో అమలు ఎంత మేరకు జరుగుతుందనే అభిప్రాయం పలువురి నుండి వ్యక్తమవుతుంది. వేల కోట్ల రూపాయల భారం పడుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ డిక్లరేషన్ అమలవుతుందా, జరగబోయే ఎన్నికల్లో ఈ డిక్లరేషన్ కాంగ్రెస్‌కు కలిసొస్తుందా అనేది వేచి చూడాలి. కర్ణాటకలో జరిగిన ఎన్నికల్లో ఇదే తరహాలో డిక్లరేషన్ ప్రకటించి కాంగ్రెస్ అధికారం చేపట్టిన సంగతి తెలిసిందే. తెలంగాణలో కూడా కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను అందరూ ఆహ్వానిస్తున్నప్పటికీ అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రంలో పూర్తి స్థాయి అమలు జరుగుతుందా అనేది పలువురు మేధావులు, విద్యావంతులు ఆలోచిస్తున్నారు. ఐదు సంవత్సరాల కాలపరిమితికి ముందుగానే 12 అంశాలకు సరిపడా బడ్జెట్‌ను కేటాయిస్తామని డిక్లరేషన్‌లో పేర్కొనగా కాంగ్రెస్ అమలు చేయవచ్చనే అభిప్రాయం మరికొందరిలో ఏర్పడుతుంది. ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించనున్నట్లు డిక్లరేషన్‌లో పేర్కొన్నారు. అంబేద్కర్ అభయహస్తం కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ. 12 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇంటి స్థలం లేని దళిత, గిరిజనులకు ఇంటి స్థలంతో పాటు ఇళ్ల నిర్మాణానికి రూ. 6 లక్షలు ఆర్థిక సహాయం చేయనున్నారు. ఎస్టీలకు పోడు భూములపై పూర్తి హక్కు అటవీ హక్కుల చట్టం పటిష్టంగా అమలు చేయనున్నారు. సమ్మక్క సారక్క గిరిజన గ్రామీణాభివృద్ధి పథకం కింద గూడెం, తండా, గ్రామపంచాయితీలకు రూ. 25 లక్షలు అభివృద్ధి నిధులు కేటాయించనున్నట్లు డిక్లరేషన్‌లో పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విద్యాజ్యోతి పథకం కింద 10వ తరగతి పూర్తి చేసిన వారికి రూ. 10 వేల నగదు, ఇంటర్ పూర్తి చేసిన వారికి రూ. 15 వేల నగదు, డిగ్రీ పూర్తి చేసిన వారికి రూ. 25 వేలు, పిజి పూర్తి చేసిన వారికి లక్ష రూపాయలు, ఎంఫిల్, పిహెచ్‌డి పూర్తి చేసిన వారికి రూ. 5 లక్షలు నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు కాంగ్రెస్ డిక్లరేషన్‌లో పేర్కొంది. అన్ని మండలాల్లో ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు, ఫీజు రీఎంబర్స్‌మెంట్ కింద అందరికి విద్య, గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యంతో పాటు విదేశీ యూనివర్సిటీల్లో ప్రవేశం పొందిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించనున్నట్లు డిక్లరేషన్‌లో పేర్కొన్నారు. వీటితో పాటు మరికొన్ని అంశాలను డిక్లరేషన్‌లో పేర్కొని ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి కాంగ్రెస్ పక్కా వ్యూహంతో ఎన్నికల్లో ముందుకు సాగాలని నిర్ణయించింది. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చి అమలు చేయని హామీలను ఈ ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ప్రతి నెల 1వ తేదీన ఉద్యోగుల వేతనాలు చెల్లించడం లేదని, వృద్దాప్య, వితంతువు, వికలాంగుల పెన్షన్లు సైతం చెల్లించడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందనే విషయాలను ఎన్నికల్లో విస్తృతంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రచారం చేయాలన్నారు. 2018లో జరిగిన గ్రామపంచాయితీ ఎన్నికల్లో ఏకగ్రీవమైన గ్రామపంచాయితీలకు నజరానా కింద రూ. 10 లక్షలు అభివృద్ధి పనుల నిమిత్త ం మంజూరు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం నేటికీ అమలు చేయలేదు. ఈ నెల 20న సూర్యాపేటలో జరిగిన ప్రగతి నివేదన సభలో ఒక్కొక్క గ్రామపంచాయితీకి రూ. 10 లక్షలు నిధులు మంజూరు చేస్తానని ముఖ్యమంత్రి కెసిఆర్ హామీ ఇచ్చి నేటికీ ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని మొండి చేయి చూపారన్నారు. దళిత బంధు పంపిణీలో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపిస్తున్నారు. ఈ వానాకాలంలో రైతుబంధు పథకం కింద పైకం నేటికీ రైతులందరి ఖాతాల్లో జమ కాలేదని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మరికొన్ని హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఒక వైపు ఎన్నికల్లో ప్రచారం చేపట్టి మరో వైపు కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను పెద్ద ఎత్తున ప్రచారం చేసి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కాంగ్రెస్ ప్రజల ముందుకు వెళ్లేందుకు సమాయాత్తమవుతుంది. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌తో పాటు ప్రభుత్వ వైఫల్యాలపై కాంగ్రెస్ చేపట్టే ప్రచారం ఏ మేరకు కాంగ్రెస్ పార్టీకి అనుకూలిస్తుందో వేచి చూడాల్సిందేనని రాజకీయ పరిశీలకులు, విశ్లేషకులు భావిస్తున్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విన్నపాలను వెంటనే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఈరోజు సాయంత్రం లోగా పంపించాలని కలెక్టర్ తెలిపారు. భూ సమస్యలపై వస్తున్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కొత్త మాడ్యూల్స్ ప్రవేశపెట్టిందని వీటి ద్వారా భూ సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి వీలవుతుందని, తాసిల్దారులు భూ సమస్యలపై వచ్చే దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి తగు నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న స్వీపర్లకు జీతం ఇవ్వకపోవడంపై కలెక్టర్ మండిపడ్డారు, వెంటనే మూడు నెలల జీతం అందించేలా తాసిల్దార్లు తగు చర్యలు తీసుకోవాలని ద్వారా కలెక్టర్ తెలిపారు. ఇంకా కొన్ని శాఖలు నూతన కలెక్టర్ సముదాయానికి రాలేదని అన్ని శాఖలు ఈనెల 31వ తేదీలోగా నూతన కలెక్టరేట్ కార్యాలయానికి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఒ పిడి కిరణ్ కుమార్, జడ్పీ సీఈఓ సురేష్ కుమార్, డిపిఓ యాదయ్య, డిఎస్ఓ సతీష్ కుమార్, డిటిడిఓ శంకర్, సిపిఓ వెంకటేశ్వర్లు ,జ్యోతి పద్మ, ఎస్సీ వెల్ఫేర్ దయానందరాణి, డీఈఓ అశోక్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఒంటరి మహిళలే టార్గెట్

(మొదటి పేజీ తరువాయి..)



మార్గం మాత్రం విసూత్నంగా.. పెళ్లయి ఏదో కారణంతో కాపురం విచ్ఛిన్నమై లేదా వేరుగా ఉంటున్న ఒంటరి మహిళలే ఇతను వల పన్నుతాడు. ఆపై నేను ఫలానా అంటూ పరిచయం చేసుకుంటాడు. తరుచుగా వస్తూ పోతూ మంచితనం కనబరిచి, వారి బలహీనతలను ఆసరాగా చేసుకొని శారీరక వాంఛను తీర్చుకుంటాడు. అంతటితో ఆగకుండా బ్లాక్ మెయిలింగ్ ఇలా ఈజీగా డబ్బుల కోసం రక్తానికి మరిగిన పులిలా ఈ తరహా మోసాలను కొనసాగిస్తూ అనేక నేరపూరిత మోసాలకు పాల్పడ్డాడు. పాపం పండి ఆ మహిళల తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో కటకటాల పాలయ్యాడు. ఎల్‌బినగర్ పిఎస్‌లో ఎఫ్ఐఆర్ నెం.157/2022లో శిక్ష కింద కేసు నమోదైంది. దింతోపాటు అదే పీఎస్‌లో మరో ఎఫ్ఐఆర్ కేసు నెం.1399/2022 లోను పలు సెక్షన్ల కింద కేసు నమోదు అయింది. అంతటితోఆగకుండా మరో కేసు ఉప్పల్ మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎఫ్ఐఆర్ నెం.658/2022, మరో ఎఫ్ఐఆర్ నెం.680/2022లో పలు సెక్షన్ల కింద మళ్లీ కేసు నమోదైంది. వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎఫ్ఐఆర్ నెం.977/2022 పలు రకాల సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. మునుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎఫ్ఐఆర్ నెం.28/2023, మరో ఎఫ్ఐఆర్ నెం.76/2023లో పలు రకాల సెక్షన్ల కింద కేసు నమోదైంది. మళ్లీ మునుగోడు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక మహిళ కేసు విషయంలో 78/2023లో పలు సెక్షన్ల కింద మళ్లీ కేసు నమోదైంది. పలు కేసులపై శిక్ష అనుభవించి బెయిల్‌పై విడుదలైనా .. మారని బుద్ధి.. ఎన్ని కేసులు పెట్టినా జైలు పాలైనా మోసగాడికి బుద్ధిరాలేదు ఇదే అదనుగా ఇంకా పలు రకాల మోసాలకు పాల్పడుతున్నాడు... వివరాల్లోకి వెళితే నల్లగొండ జిల్లా మునుగోడు మండలం పులిపలుపుల గ్రామానికి చెందిన బొలుగూరి నరసింహ అదే గ్రామానికి చెందిన పలువురు మహిళలను మాయ మాటలతో లోబర్చుకొని మహిళల వద్ద డబ్బులు తీసుకుంటూ గత నాలుగు సంవత్సరాలుగా పలు మోసపూరిత నేరాలకు పాల్పడుతున్నాడు. ఇప్పటివరకు ఇతనిపై పలు పోలీస్‌స్టేషన్లలో పలు విధాల సెక్షన్లతో ఎఫ్ఐఆర్ నమోదయ్యాయి. ఇటీవల కాలంలో ఓ కేసు విషయంపై జైలుకు వెళ్లి వచ్చి బెయిల్‌పై విడుదలై మళ్లీ పలు మోసాలు మొదలుపెట్టాడు. పలు రకాల నేరాలకు పాల్పడుతూ తప్పించుకొని తిరుగుతున్నాడు. ఈనెల 23న అదే గ్రామానికి చెందిన ఓ మహిళ బాధితురాలి తండ్రి గోలి నరసింహ తన కూతురికి జరిగిన అన్యాయంపై చండూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గోలి నరసింహ ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఇలాంటి వ్యక్తి నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడుతున్న సందర్భంగా ఇతనిపై పిడియాక్ట్ కేసు నమోదు చేసి మళ్లీ జైలుకు పంపాలని ఆవేదన వ్యక్తం చేశారు. తన కూతురుకు జరిగిన అన్యాయంపై నరసింహ ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఒక్క ఆడ కూతురు ఇలాంటి సంఘటన జరగకుండా ఉండాలంటే ఇతనిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు.అదే గ్రామానికి చెందిన మరో మహిళ తల్లి కాయితి లక్ష్మమ్మ కూడా తన కూతురు జరిగిన అన్యాయంపై స్పందించారు. ఇలాంటి మోసపూరిత వ్యక్తులపైజీవితకాలం శిక్ష విధించాలని కన్నీరు మున్నీరయ్యారు.

## ప్రభుత్వ లక్ష్యాలను ప్రణాళికబద్ధంగా పూర్తి చేయాలి

### -ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి



భువనగిరి ప్రభాతవార్త:



ప్రభుత్వ లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను సూచించారు. సోమవారం ఆమె రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకలు, తెలంగాణకు హరితహారం, ఆసరా ఫించన్, గొర్రెల పంపిణీ, బీసీ, మైనార్టీలకు లక్ష లక్ష ఆర్థిక సహాయం, గృహలక్ష్మి, ఇంటి పట్టాల పంపిణీ, జీఓ 59, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా సెప్టెంబర్ 1న హైదరాబాదులో జరిగే ముగింపు కార్యక్రమానికి జిల్లా నుంచి హాజరయ్యే విధంగా అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. వృద్ధాప్య, ఆసరా పెన్షన్ దారులు మరణించిన పక్షంలో వారి భాగస్వామికి పెన్షన్ బదిలీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, క్షేత్రస్థాయిలో పెండింగ్లో ఉన్న ఆసరా ఫించన్ దరఖాస్తులను వెంటనే మంజూరు చేయాలని తెలిపారు. గొర్రెలపంపిణీ పథకం కింద నిర్దేశించిన యూనిట్ల గ్రౌండింగ్‌కు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గృహలక్ష్మి లబ్దిదారుల ఎంపిక, ఆన్లైన్ నమోదు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా అటవీ అధికారి పద్మజా రాణి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి ఆగస్ట్ 28 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చ కులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు ప్రాధాన్యత కల్పించాలి

ఎస్‌కె.ఖలీల్

త్రిపురారం,28ఆగష్టు,ప్రభాతవార్త: గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు 5శాతం రిజర్వేషన్‌తో లబ్దిదారుల ఎంపికల్లో ప్రాధాన్యత కల్పించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు ఎస్‌కె.ఖలీల్ కోరారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ గాజుల ప్రమీలకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయాలు,కులాలకు అతీతంగా అన్ని గ్రామాలలో వికలాంగులను గుర్తించి పథకంలో అవకాశం కల్పించాలన్నారు. ఆయన వెంట సంఘం కార్యదర్శి నారాయణరెడ్డి,ఉపాధ్యక్షులు, శేఖర్, సైదులు, శ్రీనివాస్, సైదులు, తదితరులు ఉన్నారు.

## గర్భిణీ స్త్రీలకు హెల్త్ చెకప్

చండూరు,28ఆగష్టు,ప్రభాతవార్త:



చండూరు మండల పరిధిలోని గుండ్రపల్లి, చొప్పరివారిగూడెం, ఉడుతలపల్లి, పడమటితాళ్ల కస్తాల గ్రామాలకు చెందిన గర్భిణీ స్త్రీలకు సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యలక్ష్మిపథకం ద్వారా అమలు అయ్యే భోజనాలను అంగన్వాడీ నిర్వాహకులు ఆసుపత్రిలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను గురించి వివరించారు అంగన్వాడీ టీచర్లు,ఏఎన్ఎంలు,ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఎన్నిక

చండూరురూరల్,28ఆగష్టు,ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ పాల్వాయి స్రవంతి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్‌నేత ఆదేశాలమేరకు మండలంలోని తాస్కానిగూడెం గ్రామంలో గ్రామ కాంగ్రెస్ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో గ్రామశాఖ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షులుగా బుర్ర పరమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా పన్నాల గోపాల్ యాదవ్, ఉపాధ్యక్షులుగా కొండ భిక్షం గౌడ్‌లను ఎన్నుకున్నారు. అదేవిదంగా యూత్ కమిటిని ఎన్నుకున్నారు.గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులుగా అబ్బనబోయిన స్వామి యాదవ్, ఉపాధ్యక్షులుగా కొండ నరేందర్, బుర్ర గణేష్, సహాయ కార్యదర్శులుగా వంగూరి శివ,నకిరేకంటి వేణు, కోశాధికారిగా మద్ది యాదయ్య, మైనార్టీ గ్రామశాఖ అధ్యక్షులుగా ఎస్‌కె.హుస్సేన్,ఉపాధ్యక్షులుగా హుస్సేన్, లతీఫ్, ప్రధాన కార్యదర్శిగా అన్వర్, కోశాధికారిగా జిలానిలను ఎన్నుకున్నారు. ఆవుల వెంకటేష్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పిఎస్ నూతన గ్రామ కమిటి ఎన్నిక

చింతపల్లి,28ఆగష్టు,ప్రభాతవార్త:



ఎస్సీ ఏబిసిడి వర్గీకరణలో భాగంగా తక్షణమే కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని , ప్రతిపక్షాలు కూడా సహకరించాలని కోరుతూ సెప్టెంబర్ రెండోమాసంలో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభలో భాగంగా చింతపల్లి మండలంలోని మల్లారెడ్డిపల్లిలో సోమవారం ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు సందే ఏసుమాదిగ, మండల ఇన్చార్జులు మాసాని పెద్దయ్యల అధ్యక్షతన నూతన గ్రామ కమిటిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి వింజమూరు కృష్ణమాదిగ, ఎర్ర జగన్ మాదిగ,వస్తువుల బాస్కర్ మాదిగలు హాజరై కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కాటపాక సైదులుమాదిగ, ఉపాధ్యక్షులు రాములు, ముత్తయ్య,ప్రధాన కార్యదర్శి వస్కుల రమేష్,కార్యదర్శి ఆమనూరు శ్రీశైలం, సహాయకార్యదర్శి పిల్లి కొండల్, కోశాధికారి గందు రాజు, సాంస్కృతిక కార్యదర్శి పిల్లి సైదులు, వెంకటయ్య, కిరణ్ ,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవతలకు జలాభిషేకం

చింతపల్లి,28ఆగష్టు,ప్రభాతవార్త:



సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో విలసిల్లాలని కోరుతూ చింతపల్లి మండలంలో సోమవారం సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలు ,రైతులు , గ్రామదేవతలకు జలాభిషేకం చేశారు.మహిళలు నీళ్లబిందెలతో గ్రామంలో ఊరేగింపుగా వెళ్లి బొడ్రాయి,రాజరాజేశ్వరి దేవాలయంలో శివలింగం మునిగేవరకు జలాభిషేకం నిర్వహించారు.అదేవిదంగా మత్యాలమ్మ,పోషమ్మ, ఆంజనేయస్వామి, ఇదమ్మా పలు గ్రామ దేవుళ్లకు నీటితో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడిపంటలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో నిందితుని అరెస్టు

వేములపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త



చోరీ కేసులో నిందితుని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని వేములపల్లి ఎస్ఐ దాచేపల్లి విజయ్‌కుమార్ తెలిపారు. ఈనెల 24న వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన గొట్టిపర్తి ఎల్లమ్మ భర్త వెంకన్న ఇంటిబీరువాలో దాచిపెట్టిన లక్ష్మీదేవి బొమ్మ ఉన్న చిన్న బంగారు బిళ్ల, ఒక జత కాళ్ల పట్టీలు, నాలుగు కాళ్ల మెట్టెలతోపాటు కొంత నగదు అపహరణకు గురైంది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈనెల 25న కేసు నమోదు చేసిన పోలీసులు విచారణలో భాగంగా సోమవారం ఉదయం 8గం.ల సమయంలో ఆమనగల్లు గ్రామానికి చెందిన నిందితుడు గొట్టిపర్తి నరసయ్యను శెట్టిపాలెం ఎక్స్ రోడ్డు పట్టుకొని అతని నుంచి అపహరణకు గురైన వస్తువులను స్వాధీనపరుచుకొని రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు.

## మంగ రాములు దశదిన కర్మలో పాల్గొన్న జిపిఆర్

మాడ్గులపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త

మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామపంచాయితీ సర్పంచ్ మంగ యాదగిరి తండ్రి మంగ రాములు ఇటీవల మృతిచెందిన విషయం తెలిసిందే. సోమవారం నిర్వహించిన మంగ రాముల దశదినకర్మ కార్యక్రమంలో ప్రవాస భారతీయుడు యువజన కాంగ్రెస్ నాయకుడు గడ్డం పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని భార్య మంగ సుగుణమ్మ కుమారులు గ్రామపంచాయితీ సర్పంచ్ మంగ యాదగిరి, మంగ నాగరాజులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గమిని నిరంజన్ ఉపసర్పంచ్ గునిరెడ్డి మణెమ్మశ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు మంగ నాగరాజు, మంగ శ్రీనివాస్, బొప్పని లక్ష్మయ్య, వల్లపుదాసు భూలమ్మగురవయ్యతోపాటు వల్లపుదాసు సతీష్ బొప్పని నాగేష్, నన్నెబోయిన సైదులు, లింగయ్య, వేముల లక్ష్మణ్, మంగ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## లోకల్ ప్లేస్మెంట్ ఫర్ లోకల్ యూత్

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: నల్లగొండ జిల్లాలో ప్రారంభం కానున్న ఐటి హబ్‌లో ఉద్యోగాల కోసం ఈ సెప్టెంబర్ 1వ తేదిన 14 కంపెనీలతో టాస్క్ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా లక్ష్మి గార్డెన్స్, హైద్రాబాద్‌రోడ్ నందు నిర్వహించబడుతుంది. ఆసక్తి కల్గిన డిగ్రీ, బిటెక్, పోస్ట్ గ్రాడ్యుయేట్ మరియు డిప్లోమా అర్హత కలిగినయువతి యువకులు దరఖాస్తు చేసుకొని నాలుగు కాపీలు బయోడేటా ఫార్మ్ మరియు పాస్‌ఫోటో సైజ్‌ఫోటోలతో హాజరుకాగలరని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎన్.పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్: 9849909553, 9951720856 సంప్రదించగరు.

## రైతు ఉత్పత్తిదారుల సంఘం రైతుల అభివృద్ధికి తోడ్పాటు

కేతేపల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త:



కేతేపల్లి వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అస్తిత్వ వెల్ఫేర్ ఫౌండేషన్ వారి ద్వారా రైతు వేదిక నందుకొత్త రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు మరియు ప్రమోషన్ గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ ఉద్యానవనశాఖ అధికారి ఆర్ విద్యాసాగర్ మాట్లాడుతూ రైతుల అందరూ కలిసి ఒక సంఘంగా ఏర్పడి ప్రభుత్వం ద్వారా వచ్చే సబ్సిడీలను వినియోగించుకుంటూ పంటల యొక్క ఉత్పత్తులను దూర ప్రాంతాలకు అమ్మడం ద్వారా అధిక ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అస్తిత్వ వెల్ఫేర్ ఫౌండేషన్ డైరక్టర్ పంకజ్ మాల్, మాట్లాడుతూ గ్రామంలో ఉన్న రైతులందరు కలిసి ఒకసంఘాన్ని ఏర్పాటు చేసుకొని దాని ద్వారా ఆర్థిక అభివృద్ధిని సాధించాలనికోరారు. ఈ కార్యక్రమంలో యంఏఓపురుషోత్తం, ఉద్యానవన శాఖ అధికారి విద్యాసాగర్,ఏఈఓ. యం.ఉమేష్, గ్రామరైతు బంధుసమితి అధ్యక్షులు జి.వెంకటయ్య, బుచ్చయ్య, అస్తిత్వ వెల్ఫేర్ ఫౌండేషన్‌స్టాఫ్ కావ్య, జయంత్ కుమార్, సుష్మ, శ్రీకళ, చంద్రశేఖర్, వెంకట్, గాయత్రి మరియు రైతులు పాల్గొన్నారు.

## కుటుంబాన్ని పరామర్శించిన రెవ. జీవ ప్రకాశం బల్లెం

కేతేపల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త:

కేతేపల్లి మండలంలో చెరుకుపల్లి గ్రామ సర్పంచ్ చిన్న పోసుకో ప్రసాద్ పితృవియోగం నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ కేతేపల్లి మండలం అధ్యక్షులు రెవ.జీవ ప్రకాశంబల్లెం పరామర్శించారు. ఆగస్టు 28 సోమవారం రోజు కేతేపల్లి మండలంలోని చెరుకుపల్లి గ్రామంలో వైఎల్ఎన్ ఫంక్షన్ హాల్, చెరుకుపల్లి గ్రామ సర్పంచ్ ప్రసాద్ తండ్రిరాములు (74) ఇటీవల కాలంలో అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని దర్శించి,వారి కుటుంభమునకు ఆదరణ కలుగునట్లు వారి కొరకు ప్రార్ధనలు చేశారు. ఈకార్యక్రమంలో బ్లెస్సింగ్ ప్రేయర్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు, యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ కేతేపల్లి మండలంఅధ్యక్షులు రెవ.జీవప్రకాశంబల్లెం, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ నేషనల్ జనరల్ సెక్రటరీ యం.ఏ.సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ యూత్ హాస్టల్‌లో ఎల్ఐసి ఏజెంట్ల సమావేశం

ఎల్ఐసి ప్రతి వ్యక్తి భవిష్యత్తుకు రక్ష

నాగార్జునసాగర్, ఆగస్టు 28, ప్రభాతవార్త: నాగార్జునసాగర్ యూత్ హాస్టల్ నందు సోమవారం ఎల్ఐసి ఏజెంట్ల సమావేశం గంజి వెంకటేశ్వర్లు, వెంకట్‌గౌడ్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసమావేశంలో ఎల్ఐసి డిప్యూటి క్లియ మేనేజర్ బాలాజీనాయక్, ఏజెంట్లకు ఎల్ఐసి యొక్క ప్రాముఖ్యతను,గొప్పతనాన్ని ప్రజలకు అందించే సేవలను,ఏజెంట్లకు అవసరమైన నైపుణ్యాలను వివరించారు. అనంతరం ఎల్ఐసి హాలియా బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ ఏజెంట్లకు సలహాలు సూచనలు అందించారు. ఈకార్యక్రమంలో సాయి, సతీష్,మల్లిఖార్జునరావు,యాదగిరి, రఘునాథ్, యాదగిరి, రామ్మోహన్ తదితరులు ఏజెంట్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని దళితులకు ఇవ్వాలి

మునగాల, ఆగస్టు 28 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలోని సర్వే నెంబర్ 159లో గల ప్రభుత్వ భూమిని దళితులకు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, కోట గోపిలు పేరొ న్నారు. సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో దళితులకు ప్రభుత్వ భూమిని ఇవ్వాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో దళితులు సాగు చేసుకుంటుంటే కొంత మంది భూస్వాములు జీర్ణించుకోవడం లేదనా న్నారు. ఏడు సంవత్సరాల నుండి భూమిని సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న దళితులను భూమి నుండి వెళ్లగొట్టడం కోసం కుట్రలు చేస్తున్నారన్నారు. నిరుపేదలైన దళితులకు



ప్రభుత్వ భూమిని ఇచ్చే వరకు సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ అధికారులు సమగ్ర విచారణ జరిపి పేదలకు భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముల్కలపల్లి రాములు, ముత్యాలు, కోట పావయ్య, జిల్లేపల్లి అచ్చులయ్య, మనోజ్, జంగంపల్లి సాయికుమార్, గంటా నాగరాజు, జిల్లేపల్లి సతీష్, మచ్చ అంజి, మాతంగి రాంబాబు, రవి, మంగమ్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.

కోదాడ వార్త



## అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్

నడిగూడెం, ఆగస్టు 28 (ప్రభాతవార్త)

ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యపై అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేయాలని యాదవ రాజ్యాధికార సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ కోరారు. బిఆర్ఎస్ పార్టీకి ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఎన్నికల్లో ఆయనకు పోటీ చేసే అవకాశాన్ని కల్పించకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం సరైంది కాదన్నారు. జానయ్యపై కేసులు ఎత్తివేయకపోతే యాదవుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. వట్టె జానయ్యపై మంత్రి జగదీష్‌రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పార్టీ అధిష్ఠానం ఈ విషయమై దృష్టిసారించకపోతే బిఆర్ఎస్ పార్టీకి యాదవులు దూరమవుతారని ఆయన అన్నారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పిల్లుట్ల శ్రీనివాస్

మునగాల, ఆగస్టు 28 (ప్రభాతవార్త)



మండల కేంద్రానికి చెందిన వెగ్గళం రాంబాయమ్మ కుటుంబం కడు పేదరికంలో మగ్గుతున్న నేపథ్యంలో వారి కుటుంబానికి సోమవారం బిఎస్పీ కోదాడ నియోజకవర్గ ఇంచార్జి పిల్లుట్ల శ్రీనివాస్ రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులు గత 30 సంవత్సరాలుగా పూరి గుడిసెలో నివసిస్తున్నారని, ఇప్పటికైనా దాతలు స్పందించి సదరు కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలైన గృహలక్ష్మి, కృ. చేతి, కులవృత్తుదారులకు అందించే లక్ష రూపాయల రుణాన్ని అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, పోలంపల్లి సుధాకర్‌గౌడ్, మండల బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు చింతకాయల నాగరాజు, శివకుమార్, సొల్లేటి వెంకటేశ్వర్లు, రామ్‌లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాదగోని నరసింహ 24వ వర్ధంతి

చండూరు, 28ఆగష్టు, (ప్రభాతవార్త):



బడుగుబలహీన వర్గాలకు అండగా ఉంటూ పేద ప్రజలగుండెల్లో నిలిచిన వ్యక్తి కామ్రేడ్ మాదగోని నరసింహఅని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. సోమవారం చండూరు మండలం బంగారుగడ్డ గ్రామంలో నిర్వహించిన మాదగోని నరసింహ 24వ వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నరసింహ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎర్రజెండాలతో ర్యాలి నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సత్యం మాట్లాడుతూ భూస్వాములకు, పెత్తందార్లకు ఎదురుతిరిగి పేదల పక్షాన పోరాడిన వ్యక్తి మాదగోని నరసింహ అని కొనియాడారు. నేటి యువతరం ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్, జిల్లా సమితి సభ్యులు నలపరాజు రామలింగయ్య ,మాజీ జెడ్పీటిసి మాదగోని విజయలక్ష్మి, మండల పార్టీ కార్యవర్గ సభ్యులు పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, తిప్పర్తి రాములు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగల వెంకటేష్, దోటి వెంకన్న, బండమీది వెంకన్న, జిల్లా శ్రీను, గంటా రమేష్, సిహెచ్ ఈశయ్య, శాఖ కార్యదర్శి పల్లె నరసింహ, పరమేశ, ముత్తయ్య, హమీద్, శ్రీశైలం, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## పొలం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

అనంతగిరి, ఆగస్టు 28 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామానికి చెందిన దానరి సత్యవతికి వసంతాపురం రెవిన్యూ శివారులోని తెల్లబండ తండాలో 12 కుంటల వ్యవసాయ పొలాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధితురాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు పొలంలో రౌండప్ మందు పిచికారీ చేయడంతో పంట పూర్తిగా ఎండిపోయిందని ఈ విషయమై నిందితులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రభుత్వం హామీలను వెంటనే అమలు చేయాలి

నకిరేకల్, ఆగస్టు 28 (ప్రభాతవార్త) :



రాష్ట్ర ప్రభుత్వం హామీలను వెంటనే అమలు చేయాలని టిడిపి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి యాతాకుల అంజయ్య డిమాండ్ చేశారు. నకిరేకల్‌లోని తహశీల్దార్ కార్యాలయంలో టిడిపి ఆధ్వర్యంలో ప్రభుత్వం హామీలను అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ తహశీల్దార్ ప్రసాద్ నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నక్క రాంభనేష్, అంతటి రాములు, దొమ్మాటి సైదులు, నకిరేకంటి సతీష్, మొలుగూరు సునీల్, గాదగోని ఏడుకొండలు, లతీఫ్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## వడ్డెర కులస్తుల సమస్యలను పరిష్కరించాలి

కోదాడ టౌన్, ఆగస్టు 28 (ప్రభాతవార్త)



రెండు తెలుగు రాష్ట్రాల్లో వడ్డెర కులస్తుల సమస్యలను పరిష్కరించాలని జాతీయ వడ్డెర, గిరిజనల సంచార జాతుల సంఘం జాతీయ అధ్యక్షుడు ఒర్సు వేలంగిరాజు అన్నార. రాజకీయంగా, ఆర్థికంగా, పారిశ్రామికంగా తమను గుర్తించాలంటూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, యూనియన్ మినిస్టర్ రామ్‌దాస్ అథవాలేను కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ కాలం నుండి ఇంజనీరింగ్ లేని సమయంలోనే వడ్డెర కులస్తులే ఇంజనీర్లుగా మారి ఎన్నో అద్భుతమైన కట్టడాలను నిర్మించారని అలాంటి వారికి ఈ రోజు కనీసపు కాంట్రాక్టులు కూడా ఇవ్వని పరిస్థితి నెలకొందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయంగా కూడా వడ్డెర కులస్తులకు అన్యాయం జరుగుతుందని, అసెంబ్లీ స్థానాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులుగా కనీసం పోటీ చేయడానికి కూడా ఏ రాజకీయ పార్టీ కూడా గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సానుకూలంగా స్పందించారని త్వరలోనే వడ్డెర సమస్యలను పరిష్కరించేందుకు కోదాడకు వస్తున్నట్లు వారు తెలిపినట్లు స్పష్టం చేశారు.

## వినియోగదారుల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఏలే వెంకటేశ్వర్లు

చండూరు, 28ఆగష్టు, (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘం ప్రధాన కార్యదర్శిగా చండూరు పట్టణానికి చెందిన ఏలే వెంకటేశ్వర్లును నియమించినట్లు ఆ సంఘం నాయకులు మండడి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహార పదార్థాల కల్తీని నివారించడంలో కల్తీ నిరోధకశాఖ పూర్తిగా విఫలం అయ్యిందని అన్నారు. కొంతకాలంలో వినియోగదారులు చాలా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని జిల్లాల్లో పర్యటించి వినియోగదారులలో చైతన్యం తీసుకువస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎరుకల హిమగిరి, వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు, పాల్గొన్నారు.




## భగవద్గీత శ్లోకాల పోటీల నిర్వహణ

కొండమల్లేపల్లి, ఆగస్టు 28 (ప్రభాతవార్త)

త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక నల్లగొండ కమిటీ వారి ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి, పాత ఎస్ఎల్‌బిసి ఆఫీస్ పక్కన 6వ తేదీ జన్మాష్టమి వేడుకలు మొదలై 11వ తేదీ ఊరేగింపుతో ముగుస్తాయి. సోమవారం గౌతమి స్కూల్‌నందు భగవద్గీత శ్లోకాల పోటీ నిర్వహించి బహుమతులను అందించారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సమితి-ఇందూ జ్ఞానవేదిక-నల్లగొండ కమిటీ అధ్యక్షుడు, సభ్యులు పగిడిమర్రి వెంకటేశం, మేకల శ్రీనివాసులు, చంద్రమౌళి, చక్రధర్, పరమేష్, రంగారెడ్డి, వెంకటమ్మ, కవిత, గౌతమి స్కూల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు. మొదటి బహుమతి 7వ తరగతి విద్యార్థిని ఎం.విద్య, రెండవ బహుమతి 9వ తరగతి విద్యార్థిని కావేరి, మూడవ బహుమతి 7వ విద్యార్థి ఈ.ప్రవీణ్ గెలుచుకున్నారు. గౌతమి స్కూల్‌లో గెలుపొందిన విద్యార్థులకు కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ నయీం బహుమతులు అందజేశారు.

# కాంగ్రెస్ పాలనలోనే పేదలకు న్యాయం

**- పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు**

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ పాలనలోనే తెలంగాణ లోని పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం,నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇట్లు ఇవ్వాలని నిరసిస్తూ టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణారావు ఎమ్మార్వో ఆఫీస్‌ని ముట్టడించారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున మహిళలతో కాంగ్రెస్ నాయకులతో ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలోకి పోలీసులు అనుమతించకపోవడంతో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు తహసీల్దార్ కార్యాలయంలోకి వెళ్లడానికి ప్రయత్నించగా పోలీసులకు కాంగ్రెస్ నాయకులకు స్వల్ప తోపులాట చోటు చేసుకుంది. అనంతరం లబ్ధిదారుతో కలిసి తహసీల్దార్ జాహెద్ పాషాకు 3,000 ల డబుల్ బెడ్ రూమ్ దరఖాస్తులతో వినతి పత్రం అందజేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న మండలంలో ఏ ఒక్క నిరుపేద కు డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిన దాఖలాలు లేవని వారు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి నిరుపేదనికి ఇందిరమ్మ నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు ఎస్సీ ఎస్టీలకు ఆరు లక్షలు చేస్తామన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్న నియోజకవర్గంలో ఏ ఒక్క నిరుపేదనికి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ఎన్నికల వచ్చిందంటే బిఆర్ఎస్ పార్టీ నాయకులు దళిత బంధు,బీసీ బందు అదేవిధంగా గృహలక్ష్మీ పథకాలు మంజూరు చేయిస్తామని మాయ మాటలు చెప్పి గులాబీ కండువలు కప్పుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళ లకు 500 కు గ్యాస్,ఆర్టీసీ బస్సుల ఉచిత ప్రయాణం,18 సంవత్సరాల నిండిన



చదువుకున్న యువతులకు స్కూటీ అందజేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అమలవు తాయని రాబోవు ఎన్నికల్లో చేతు గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిరుదు రాయమల్లు,మాజీ మున్సిపల్ చైర్మన్ రాజయ్య, మాజీ ఎంపిపి గోపగోని సారయ్యగౌడ్, మాజీ మత్స్యశాఖ చైర్మన్ చేతి ధర్మయ్య,మండల పార్టీ అధ్యక్షులు మునీర్,సర్పంచ్ ఒరుగంటి కొమురయ్య, ఎంపిటిసి రావి సదానందం, నాయకులు అల్లం దేవేందర్,గోలి సుధాకర్,నబ్బని రాజమల్లు, బంగారు రమేష్,రణవేన శ్రీనివాస్, క్రాంతి,శివరామకృష్ణ,పులి ఇంద్రక రణరెడ్డి,మెడి అశోక్,ముస్క మధుకర్,గోనే దేవేందర్,ఆవుల సాయి కృష్ణ,మేడిద తిరుపతి,ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి బిఆర్ఎస్ టికెట్ బొద్దుల లక్ష్మణ్‌కు కేటాయించాలి

**- దాసరి మనోహర్‌రెడ్డికి పద్మశాలీలు ఓట్లు వేసేదే లేదు**

ఎలిగేడు,ప్రభాతవార్త :

పెద్దపల్లి ఎమ్మెల్యే బిఆర్ఎస్ టికెట్ బిసి నాయకుడు,పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు,కెసిఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌కు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎలిగేడు మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో పద్మశాలి మండల సమావేశం ఏర్పాటు చేసి ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ,పద్మశాలి సంఘం జిల్లా జాయింట్ సెక్రటరీ బూర్ల సత్యనారాయణ,పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు మామిడాల రమేష్,గ్రామశాఖ అధ్యక్షుడు బూర్ల వెంకటసత్యం,యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేర్గ యాదగిరి మాట్లాడుతూ



పెద్దపల్లి నియోజకవర్గంలో పద్మశాలి కులస్తుల ఓట్లు దాదాపు 40 వేల పైచిలుకు వరకు ఓట్లు ఉన్నాయని,అయినప్పటికీ కూడా పద్మశాలి కులస్తులకు టికెట్ కేటాయిం చకుండా మళ్ళీ దాసరికే కేటాయించడం,సర్వేలన్నీ దాసరికి వ్యతిరేకంగా ఉన్నప్పటికీ టికెట్ ఇవ్వడం ఏమిటని అన్నారు. కెసిఆర్ సేవాదళం పేరిట నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలను బొద్దుల లక్ష్మణ్ తన అనుచరులతో చేయిస్తూ పార్టీ అభివృద్ధికి ఎంతో దోహదపడ్డారని, ఎంతోమంది బడుగు బలహీన వర్గాల ప్రజలను ఆపదలో ఆదుకున్నాడని అన్నారు. రానున్న ఎన్నికలలో దాసరి మనోహర్‌రెడ్డికి పద్మ శాలిల ఓట్లు వేసే ప్రసక్తే లేదని తీర్మానం చేశారు. బొద్దుల లక్ష్మణ్‌కు టికెట్ కేటాయిస్తే బిసిలు అందరం ఏకతాటిపైకి వచ్చి గెలిపించుకుం టామని,లేదంటే తమ సత్తా ఏమిటో చూపిస్తా మన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే దాసరి మనోహ ర్‌రెడ్డి బీసీలకు అందులోనూ పద్మశాలీలకు చేసింది ఏమి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బింగి రాజు,వెంగలదాస్ భాస్కర్,కట్ల సత్యం,బొద్దుల వెంకన్న, సాయినాథ్,వెంగలదాస్ రాజమౌళి,కట్ల ప్రకాష్, పర్స శ్రీనివాస్, మల్లేశం, కుమారస్వామి ,దూడెం వీరేశం, సత్య నారాయణ,కట్ల రవి,ప్రభాకర్, రాజమల్లయ్య, మల్లేష్,కనుకయ్య, రమేష్, పెంటయ్య, రాజేశం,కట్ల శంకరయ్య, రవీందర్,పద్మశాలి మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈవీఎం యంత్రాలు,వివి ప్యాట్ల వినియోగంపై అవగాహన

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



అర్హులు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండి రానున్న ఎన్నికలలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి రాఫ్ ఖాన్ అన్నారు.సోమవారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వాసవి డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు ఓటు ప్రాముఖ్యతను, ఓటర్ నమోదు,ఓటుహక్కు సద్వినియోగంపై,ఈవీఎం యంత్రాలు,వివి ప్యాట్ల వినియోగం అవగాహన కల్పించారు. ఓటరు నమోదు కార్యక్రమం పకడ్బందీగా చేపట్టామని, అర్హులందరికి ఓటు హక్కు కల్పించుటకు సహకరించి పక్కా ఓటరు జాబితా రూపకల్పనకు గాను తోడ్పడాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారందరూ,అక్టోబర్ 1.2023 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే వారందరూ తప్పనిసరిగా ఓటర్‌గా నమోదు చేసుకోవాలని,అర్హులు అందరు విధిగా ఓటు హక్కును నమోదు చేసుకొని ఉండాలని తెలుపుతూ,ఓటు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జాహెద్ పాష,ప్రిన్సిపల్,రాజ్ కుమార్ లెక్చరర్స్,విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల సంబరాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా మహ్మద్ హమీద్‌ను నియ మించడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ నాయకులు సోమ వారం సాయం త్రం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి సంబ రాలు జరుపుకున్నారు. ప్రధాన రహదారి గుండా ర్యాలీగా తరలివెళ్లి అమరవీరుల స్థూపం ఎదుట బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు, కాంగ్రెస్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. ఇప్పటి వరకు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా హమీద్ కొనసాగగా, కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం తిరిగి హమీద్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారిచేశారు. రెండవ సారి అధ్యక్షులుగా నియమాకం కావడంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు పాపగారి రాజుగౌడ్, ఒరుగంటి నర్సింలు , లచ్చయ్య, గుడికాడి కుమార్, చేరాల పవన్‌గౌడ్, జంగం రాజు, అన్వర్, హమీద్, సోను, అమీర్, అప్సర్, ఖలీల్‌లుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ పాడిని కలిసిన ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు

వీణవంక, ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, పాడి కౌశిక్ రెడ్డిని సోమవారం హైదరాబాద్ లోని తన నివాసంలో వీణవంక మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, లస్మక్కపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు మర్రి సంపత్, బిఆర్ఎస్ మండల యువ నాయకులు కొండాల్ రెడ్డి, చరణ్ లు మర్యాద పూర్వకంగా కలిసారు. అనంతరం వీణవంక నుండి ఇల్లందకుంట వరకు పాదయాత్ర సందర్భంగా రాముల వారి ఆలయం నుండి తెచ్చిన ప్రసాదాన్ని విప్‌కు అందజేశారు.

## విద్యార్థులకు గొడుగుల పంపిణీ

పాలకుర్తి, ప్రభాతవార్త.



మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వెంకటస్వామి ఫౌండేషన్ తరుపున సోమవారం గొడుగుల పంపిణీ చేపట్టారు. వివేక్ యువసేన అధ్యక్షుడు కొట్టపర్తి నరేష్ ఆధ్వర్యంలో ఈ గొడుగుల పంపిణీ కార్యక్రమం జరిగింది. బిజెపి పార్లమెంట్ కన్వీనర్ మల్లికార్జున్ హాజరయ్యారు. వెంకటస్వామి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, పాఠశాలలో బెంచీల పంపిణీ కూడా చేయడం జరిగిందని, పాలకుర్తి మండలంలో అనేక పాఠశాలలకు బెంచీలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు గాండ్ల నరేష్, చెలకలపల్లి లింగమూర్తి, నరేష్, సాగర్, అనిల్, రాజు, శేఖర్ తదితరులున్నారు.

## నిరుపేదలకు ఉచిత పట్టాలు ఇవ్వాలి

పాలకుర్తి, ప్రభాతవార్త.



మండలంలోని నిరుపేదలకు ఉచితంగా పట్టాలు ఇవ్వాలని జిడినగర్ సర్పంచ్ నూర సమ్మయ్య సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నా మండలంలో చర్చనీయాంశంగా మారింది. జీవో నెంబర్ 58, 59ని అనుసరించి, మండలంలోని చాలా గ్రామాల్లో అనేక మంది నిరుపేదలు కేశోరాం కర్మాగారంలో పని చేస్తున్న కార్మికులు ఇండ్ల స్థలాల కోసం అర్జీలు పెట్టుకున్నారు. కానీ ప్రభుత్వం పట్టాలు ఇవ్వకపోగా, వారిని డబ్బులు కట్టాలంటూ పలువురికి నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగానే ఆయన సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు బాధితులందరితో కలిసి ధర్నా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల నుంచి అనేక మంది బాధితులు ఈ ధర్నాకు తరలివెళ్లారు. ప్రభుత్వం చూపిస్తున్న ద్వంద్వ వైఖరిని నిరసిస్తూ సమ్మయ్య చేపట్టిన ఉచిత ఇండ్ల పట్టాల ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టడం మండలంలో అనేక వర్గాల నుంచి మద్దతు లభిస్తుంది. సమ్మయ్య తమ పక్షాన ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల బాధితుల్లో హర్షం వ్యక్తం అవుతుంది.

# ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్‌తో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం

మంథని -ప్రభాతవార్త



రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన డిక్లరేషన్‌ను ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే చేవెళ్ల నుండి ప్రకటించిన నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమైందని మంథని డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం అన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు సోమవారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ చేసిన సందర్భంగా స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బడుగు బలహీన వర్గాల ప్రజల కష్టాలను నెరవేర్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని చేవెళ్లలో జరిగిన ప్రజాగర్జనలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ప్రకటించిన ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్‌లో ఉన్న అంశాలను రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి తీరుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయటం జరుగుతుందన్నారు. ఈ డిక్లరేషన్ గురించి మంథని నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన ప్రజలకు వివరించి కాంగ్రెస్‌విజయంలో దోహద పడాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి కెసిఆర్ ప్రభుత్వం దళిత గిరిజనులపైన ఎన్నో భౌతిక దాడులు జరుగుతున్నాయని మంథని నియోజకవర్గంలో గడిచిన 9 సంవత్సరాలుగా దళిత గిరిజన సోదరులపై దాడులు హత్యలు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంథని రాకేశ్, నాయకులు శశిభూషణ్‌కాచే, ఒడ్నాల శ్రీనివాస్, వేల్పుల రాజు, పోలు శివ, పేరవేన లింగయ్యయాదవ్, రావికంటి సతీష్, గోటికారి కిషన్, కుడుదుల వెంకన్న, రాం రాజశేఖర్, బూడిద శంకర్, ఊదరి శంకర్, పార్వతి కిరణ్, దొరగోర్ల శ్రీనివాస్‌యాదవ్, మాచిడి రవితేజగౌడ్, ఆరెల్లి కిరణ్‌గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలు ఉమెన్ సేఫ్టీపైఅవగాహన

మంథని - ప్రభాతవార్త



సైబర్ మోసలు ఉమెన్‌సేఫ్టీపైన స్థానిక మైనార్టీ పాఠశాల విద్యార్థినీలకు సోమవారం మంథని ఎస్సై కిరణ్ ఆధ్వర యంలో అవగాహన కల్పించారు. రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు మహిళల భద్రత - పోలీసుల భాద్యత అనే అంశంపైన అవగాహన కల్పించారు. విద్యార్థినిలు ఆన్‌రైడ్ ఫోన్‌లు ఎక్కువగా ఉపయోగిస్తుంటారని సైబర్ మోసాలు జరిగే అవకాశాలు ఎక్కువా ఉంటాయని దీని విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆయన అన్నారు. మహిళలు విద్యార్థిని ల కోసం షీటీం లు ఉన్నాయని ఏవిధమైన ఇబ్బందులు సమస్యలు ఉన్నను షీటీంకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్స్‌పాల్‌తో పాటు రెండవ ఎస్సై రాణి ఉన్నారు.

## రాఘవపట్నంలో గ్రామీణ్ స్వచ్ఛ సర్వేక్షన్

గొల్లపల్లి,ప్రభాతవార్త :



స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్-2023లో భాగంగా జగిత్యాల జిల్లాలోని 26 గ్రామాల్లో శాంపిల్ సర్వే బృందం పరిశీలనలో భాగంగా సోమవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల రాఘవపట్నం గ్రామాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సర్వేలో భాగంగా గ్రామంలోని 15 ఇండ్లను పరిశీలించి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్వహణ, తడిపొడి చెత్త నిర్వహణ, ఇంకుడుగుంత నిర్వహణపై ఇంటి సభ్యులతో చర్చించడం జరిగింది. గ్రామ పంచాయతీ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, రామాలయం అక్కడి మరుగుదొడ్డి నిర్వహణ తదితర పారిశుద్ధ్య కార్యక్రమాలపై నిర్వాహకులతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం నుండి పి. శ్రీనివాస్, డిఆర్డీవో నరేష్, ఎంపిడివో నవీన్, ఎంపివో సురేష్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ రాగం శంకరయ్య, ఎంపిటిసి సింగిరెడ్డి మధుకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఒడ్నాల అంజయ్య, పంచాయతీ కార్యదర్శి అయితరవేణి కనుకలక్ష్మి, మాజీ సర్పంచ్ బుర్ర తిరుపతిగౌడ్, గ్రామ పంచాయతీ పాలకవర్గం మండల పంచాయతీ కార్యదర్శులు ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత, జ్యోతి, ఐకెపి అంగన్వాడీ టీచర్స్, ఎఎన్ఎం, వివోలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేస్తున్న టిఆర్ఎస్ పార్టీ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జగిత్యాల జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కలెక్టర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్, బిజెపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, బిసి బంధు, దళితబంధు, గృహలక్ష్మి తదితర సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్, డాక్టర్ జెఎన్ వెంకట్, సాంబారి ప్రభాకర్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్స్ డాక్టర్ శైలేంధర్‌రెడ్డి, పడాల తిరుపతి, జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ మదన్మోహన్, కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్, ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిళ్ల సత్యనారాయణ, బిజెపి నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, జెఎన్ సునీతాదేవి, పట్టణ, రూరల్ మండల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండల ధర్మారం గ్రామానికి చెందిన బిజెపి నాయకులు, ఉప సర్పంచ్ గోస్కుల గంగాధర్ తల్లి దేవేంద్రకు సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన 18 వేల రూపాయల విలువగల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో వారికి అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్. ఈ కార్యక్రమంలో నాయకులు గిద్దె శంకర్, గిద్దె రాజు, దండిగె శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి మండల ఇంఛార్జీగా సదాశివ్

మంథని - ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ రామగిరి మండల ఇంఛార్జీగా మంథనికి చెందిన ఎడ్ల సదాశివ్‌ను నియమించినట్లు జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణి క్రాంతికుమార్ తెలిపారు. సోమవారం జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్ ఉత్తర్వులు జారీ చేయగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి, అస్సాం ఎమ్మెల్యే సుశాంత్ నియామాక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా సదాశివ్ మాట్లాడుతూ తన నియామాకానికి సహకరించిన రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సునీల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాజేందర్, అధికార ప్రతినిధి పోతరవేణి క్రాంతికుమార్, కన్వీనర్, కోకన్వీనర్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోరబోయిన మల్లికార్జున్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న చెన్నమనేని వికాస్‌రావు దంపతులు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త :



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని మహారాష్ట్ర మాజీ గవర్నర్, బిజెపి సీనియర్ నాయకులు చెన్నమనేని విద్యాసాగర్‌రావు తనయుడు, ప్రతిమ ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ చెన్నమనేని వికాస్‌రావు దీప దంపతులు సోమవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ నెల 30న హైదరాబాద్‌లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరనున్న నేపథనయంలో ముందుగా రాజన్నను దర్శించుకున్నట్లు తెలిపారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణతో సమావేశమయ్యారు.

## రూ.2.50 లక్షల ఎల్వోసి అందించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం గుట్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన లక్ష్మి అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఆర్థిక సమస్యలతో బాధపడుతూ ఉండగా స్థానిక గ్రామ నాయకులు విషయాన్ని ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిమ్స్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిమిత్తం 2.50 లక్షల ఎల్వోసి లక్ష్మి కుటుంబ సభ్యులకు అంతర్గాం గ్రామంలో అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్. ఎల్వోసి అందించిన ఎమ్మెల్యేకు లక్ష్మి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, సర్పంచ్ బోనగిరి నారాయణ తదితరులు ఉన్నారు.

# గ్రామ పంచాయతీ అభివృద్ధిపై బి ఫౌండేషన్ ట్రైనింగ్

## 17 మంది అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ సెంట్రల్ టీమ్ రాక

<u>*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*</u>

జగిత్యాల జిల్లాలో 05 రోజులు పర్యటిస్తున్న అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ (సెంట్రల్ టీమ్) మొత్తం బృందంలో 17 మంది సభ్యులు గ్రామ పంచాయతీ అభివృద్ధిపై బి ఫౌండేషన్ ట్రైనింగ్ విద్యా,వైద్యం ఆరోగ్య,అగ్రికల్చర్ యాక్టివిటీస్ వీటిపై అవగాహన కలిగించారు.జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష వారిని కలెక్టర్ కార్యాలయంలో కలిసిన 17 మంది అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 33 జిల్లాలు ఏర్పడిన కొత్తగా కలెక్టర్ కార్యాలయాలు నిర్మించుకొని ప్రజలకు అత్యంత చేరువలో ప్రభుత్వ పథకాలు చేరవేసేందుకు జిల్లా పాలన యంత్రాంగం విశేష కృషి చేస్తుందని అభివృద్ధి సంక్షేమంలో జగిత్యాల జిల్లా ప్రథమ స్థానంలో నిలస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ సెంట్రల్ టీం వారికి వివరించారు.గ్రామ పంచాయతీ మల్యాల మండల ం,ముత్యంపేట,గొల్లపల్లి,తిరుమలాపూర్ రాయికల్ ఇటిక్యాల,కోరుట్ల మండలం నాగులపేట గ్రామాలలో ఈ బృందం పర్యటించి గ్రామ పంచాయతీ అభివృద్ధిపై ఫౌండేషన్ అవగాహన పెంపొందించుకుంటారు.ఈ సందర్భంగా



సెంట్రల్ టీం సభ్యులకు కలెక్టర్ అభివృద్ధి పథకాలను వివరించారు.ఫైనాన్స్,పవర్స్,అడ్మినిస్ట్రేషన్ ఈ అంశాలలో జగిత్యాల జిల్లా ముందజంలో ఉందన్నారు.తండాలు గ్రామ పంచాయతీలుగా మారాయని తెలిపారు.మౌలిక సదుపాయాలు,సమస్యల పరిష్కారంకై కృషి చేస్తున్నామని తెలిపారు.రైతుబంధు,రైతుభీమా ద్వారా రైతులను అన్ని విధాల ఆదుకుంటున్నామని చెప్పారు.అనంతర సెంట్రల్ టీం అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ బృందం క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్ డిఆర్డీఏపిడి నరేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్దంగా ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి

## జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష
## సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో స్వాతంత్య్ర వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహణ
## ఆసరా ఫించన్ బదిలీ 3 రోజుల్లో పూర్తి చేయాలి

<u>*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*</u>

ప్రణాళికాబద్దంగా ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలు,లక్ష్యాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి స్వాతంత్య్ర వజ్రోత్సవ ముగింపు




వేడుకలు,తెలంగాణకు హరితహారం,ఆసరా ఫించను,గొర్రెల పంపిణీ,బిసి,మైనార్టీలకు లక్ష ఆర్థికసహాయం,గృహలక్ష్మి,దళితబంధు,ఇంటి పట్టాల పంపిణీ,జీవో 59,కారుణ్య నియామకాలు,జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్దీకరణ వంటి పలు అంశాలపై సిఎస్ జిల్లా కలెక్టర్‌లకు పలు సూచనలు చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ వీడియో కాన్ఫరెన్స్‌లో వివరించిన అన్ని అంశాలను సబంధిత అధికారులు సమన్వయంతో పూర్తిచేసే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

<u>*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*</u>

జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామంలో రూ.6.63 లక్షల నిధులతో ఎస్సీ సంఘం కమ్యూనిటీ హాల్,రూ.18.80 లక్షలతో నిర్మించిన మాడల్ కాలనీ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించి,గ్రామంలో రెడ్‌క్రాస్ సొసైటీ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో వృద్దులు,దివ్యాంగులు,ట్రాన్స్‌జెండర్‌ల కోసం మొబైల్ మెడికేర్ యూనిట్,ఉచిత వైద్య సంచార వాహనం ద్వారా ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్.అనంతరం గ్రామానికి చెందిన బాలు గౌడ్ ప్రమాదవశాత్తు గాయపడగా పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ నక్కల రాధరవీంధర్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,ప్యాక్స్ చైర్మన్‌లుమహిపాల్‌రెడ్డి,సందీప్‌రెడ్డి,సర్పంచ్ బోనగిరి నారాయణ,ఎంపిటిసి



భూపెల్లి శ్రీనివాస్,ఉప సర్పంచ్ నోముల శేఖర్‌రెడ్డి,మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి,నాయకులు,అధికారులు,కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కోల్ ఇండియా మాదిరిగా 11వ వేతన ఒప్పంద 23 నెలల ఏరియర్స్ చెల్లించాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

కోల్ ఇండియా మాదిరిగా 11వ వేతన ఒప్పంద 23 నెలల ఏరియర్స్ ఆగస్టు నెల జీతంతో సెప్టెంబర్ 3న చెల్లించాలని బిఎంఎస్ జాతీయ నాయకులు, జెబిసిసిఐ సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులకు జెబిసిసిఐ ఒప్పందం మే 20వ తేదీన కోల్‌కత్తా ఒప్పందం జరిగిన వెంటనే జూన్ మాసం నుంచి కొత్త జీత భత్యాలు చెల్లించిన విధంగా, కోల్ ఇండియా మాదిరిగా ఆగస్టు నెల జీతంతో సెప్టెంబర్ 3న చెల్లిస్తున్న విధంగా సింగరేణి కార్మికుల 23 ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్‌చేశారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి 70 మిలియన్ టన్నుల



ఉత్పత్తి సాధించామని, 32వేల ఒక వంద ఎనభై నాలుగు కోట్లు వచ్చిందని 30.04.2023న జరిగిన బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ సమావేశంలో వెల్లడించారని, అత్యధికంగా లాభాలు గడించిన సంస్థగా పేరు ప్రఖ్యాతులు సాధించిన సంస్థగా దేశానికి, రాష్ట్రానికి వెన్నెముకగా ఉన్న సింగరేణి కాలరీస్ సంస్థలో ఏరియర్స్ చెల్లించడానికి ఇప్పటి వరకు సరైన వైఖరి ప్రకటించకపోవడం మూలంగా సింగరేణి కార్మికులలో అసంతృప్తికి గురవుతున్నారని, తక్షణమే ఏరియర్స్ చెల్లించేందుకు సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు.




## మహిళల భద్రత పోలీసు బాధ్యత

**ముత్తారం, ప్రభాతవార్త.**

మహిళల భద్రత పోలీసుల బాధ్యతని మంథని సిఐ గడిగొప్పుల సతీష్



అన్నారు. ముత్తారం మండలంలోని దరియాపూర్ మోడల్ స్కూల్‌లో ముత్తారం పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ మోసాలు, ఉమెన్ సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని సిఐ గడిగొప్పుల సతీష్, ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం సిఐ సతీష్ మాట్లాడుతూ విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాలు, వేధింపులు, ఉమెన్ సేఫ్టీ, షీ టీమ్స్, హాక్ ఐ యాప్, అభయ యాప్‌ల ఉపయోగంపై వివరించారు. మహిళల రక్షణ కోసం షీటీంలు పని చేస్తున్నాయని తెలిపారు. మహిళలు, విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్‌కు పాల్పడితే జరిమానాతోపాటు జైలు శిక్ష తప్పదని అన్నారు. తాత్కలిక ఆనందాల కోసం ప్రలోభాలకు, ఆకర్షణలకు గురై భవిష్యత్ నాశనం చేసుకోవద్దని, కష్టపడి చదివి ఉద్యోగాఉల సాధించాలని, సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే వాటి భారీన పడకుండా ఉండవచ్చని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్, రోడ్డు సేఫ్టీలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థినీలు పోలీసులకు రాఖీలు కట్టారు. కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ నాయకత్వంలో విజయం సాధిస్తాం

**చందుర్తి, ప్రభాతవార్త.**

దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలంగాణలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ అన్నారు. చందుర్తి మండలంలో మల్యాల, చందుర్తి గ్రామాల్లో సోమవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ పాలనను చూసి దేశ ప్రజలందరూ ఆకర్షిస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వేములవాడ నియోజక వర్గానికి వచ్చే వలసవాదులను తరిమికొట్టాలని అన్నారు. 1200 మంది ఆత్మ బలిదానాల తెలంగాణ ఇవాళ కెసిఆర్ పాలైందని అన్నారు. పెద్ద ఎత్తున కష్టపడి సాధించిన తెలంగాణలో ఈ దోపిడీ పాలనకు, ఈ కుటుంబ పాలనకు, ఈ అవినీతి పాలనకు, ఈవారసుల పాలనకు వ్యతిరేకంగా ఇవాళ ప్రజా సంగ్రామ యాత్ర ఈ రాష్ట్రంలో జరిగిందని అన్నారు. అవినీతిపై పెద్ద ఎత్తున పూర్వ బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ నాయకత్వంలో ఇప్పటికే 1550 కిలోమీటర్లు ప్రజా సంగ్రామ యాత్ర పాదయాత్ర చేసి ప్రజానీకం అందరినీ కూడా చైతన్యవంతులను చేశారని అన్నారు. ప్రపంచంలోనే అగ్రగామి సభ్యులు ఉన్నటువంటి పార్టీ బిజెపి పార్టీ అని, ఈ పార్టీ తరుపున ఎన్నికల బరిలో నిలవడం అనేది సాధ్యం కానటువంటి అంశం అని, ఎన్నికల బరిలో ఒక వ్యక్తి నిలబడాలంటే ఆ ప్రాంతం పట్ల, ప్రజల పట్ల, ప్రజా సమస్యల పట్ల, ప్రభుత్వాల పట్ల, చిత్తశుద్ధితో ప్రశ్నించేటువంటి నాయకులకు బిజెపి అవకాశం ఇస్తుందని అన ఆనరు. ఈ బిజెపి పార్టీ వారసత్వ పార్టీ కాదని, వారసత్వానికి ఈ పార్టీలో తావు లేదని, పార్టీలో పని చేసిన వ్యక్తుల గురించి, వ్యక్తిత్వం గురించి ఆలోచించే పార్టీ ఈ బిజెపి పార్టీ అని అన్నారు. పార్టీ ఎవరికీ టిక్కెట్ ఇస్తుందో ఆ వ్యక్తి కొరకు అందరూ కలిసి పని చేసేటువంటి ఆస్కారం ఉంటదన్నారు. శక్తి కేంద్రం, బూత్ కమిటీ ఇన్‌ఛార్జీలతో కలిసి పార్టీని ముందుకు తీసుకుపోతామని అన్నారు. బిజెపి పార్టీలో చురుకుగా పని చేసే వ్యక్తులకు మాత్రమే టికెట్ ఇస్తుందని అన్నారు.

# ప్రజలకు సేవ చేసేందుకు ఎమ్మెల్యే బరిలో ఉన్నా: సాముల జైపాల్‌రెడ్డి

**కోదాడ టౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త :** కోదాడ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ కోసం ధరఖాస్తు చేసుకున్నానని సాముల జైపాల్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ సాముల జైపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎంఎస్ బంకెట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆశీర ్వదించి ఎమ్మెల్యే టిక్కెట్ ఇస్తే ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అమలు చేయడంతో పాటు ప్రత్యేక కార్యాచరణతో నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. మోతె, నడిగూడెం నాన్ ఆయకట్టు ప్రాంతాలకు సాగు నీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు. జైపాల్‌రెడ్డి ఫౌండేషన్‌తో కొద్ది మందికి మాత్రమే సేవలందించే అవకాశం ఏర్పడిందని, అదే ఎమ్మెల్యేగా లక్షలాది మంది ప్రజలకు సేవ చేసే అవకాశం ఉంటుందన్నారు. ఉన్నత విద్యనభ్యసించి అమెరికాలో ఉద్యోగం వదిలి వ్యాపారాలు చేస్తూ వాటిని వదిలేసి ప్రజల కోసం కోదాడ ప్రాంత వాసిగా వచ్చానన్నారు. కోదాడ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. గత కొద్ది రోజుల నుండి నియోజకవర్గ వ్యాప్తంగా 35 గ్రామాల్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి స్ఫూర్తితో పాదయాత్ర చేశానన్నారు. గ్రామ గ్రామాన ప్రజలు అనేక సమస్యలతో ఉన్నారని, ప్రజలందరి సమస్యలు తెలుసుకున్నానని ఎమ్మెల్యేగా విజయం సాధించి కాంగ్రెస్ పార్టీ నుండి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.



# సీసీ రోడ్లు, అంతర్గత డ్రైనేజీలు నిర్మిస్తే అభివృద్ధి చేసినట్టేనా ..?

**- బీజేపీ రాష్ట్ర నేత గూడూరు నారాయణరెడ్డి**

**వలిగొండ, ప్రభాతవార్త :** భువనగిరి నియోజకవర్గంలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మించేసి అభివృద్ధి పర్చాననటం సరైనదేనా .. కేవలం సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలతో అభివృద్ధి చెందినట్లా అని బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి ప్రభుత్వం, స్థానిక శాసనసభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డిపై నిప్పులు చెరిగారు. సోమవారం స్థానిక శివసాయి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. మండలంలో వివిధ గ్రామాలకు వెళ్లే రోడ్లు పూర్తిగా ధ్వంసం అయితే పట్టించుకునే నాధుడే లేడని, వలిగొండం - నాగారం మూసీ బ్రిడ్జిపై రోడ్డు పూర్తిగా గుంతలమయం అయ్యి ఇనుప చువ్వలు తేలి ప్రమాదకరంగా ఉంటే తూతూ మంత్రంగా మరమ్మత్తులు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. మాందాపురం గ్రామ స్ప్రేజీ సమీపం మూలమలుపు వద్ద పెద్ద గుంతలు ఏర్పడి ద్విచక్రవాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారని, ఆదమరిస్తే ప్రాణాలు హరి అని, వెల్వర్తి నుండి ఆర్రూరు రోడ్డు, వలిగొండ నుండి సుంకిశాల రోడ్డు, సుంకిశాల నుండి పులిగొల్ల రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యి ప్రమాదాలకు నిలయంగా మారితే పట్టించుకునే పాలకుడు కరువయ్యారని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే పైళ్ళ వెంటనే స్పందించి రోడ్లు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆర్‌ఆర్‌ఆర్ బాధితులు 800ల మంది ఉండేవారిని పట్టించుకోకుండా



నిర్లక్ష్యం చేయడం తగదని అన్నారు. నియోజకవర్గంలో వేల మంది దళితులు ఉంటే 411 మందికి మాత్రమే దళిత బంధు ఇచ్చారని, అందులో ముఖ్యమంత్రి కేసిఆర్ దత్తత గ్రామానికే అదిక ప్రాధాన్యత నిచ్చారని అన్నారు. నియోజకవర్గంలో గుట్టలు తవ్వి వ్యాపారం చేస్తున్నారని, నియోకజవర్గ అభివృద్ధి జరగకుంటే వచ్చే ఎన్నికల్లో శంకరగిరి మాన్యాలకు ప్రజలు పంపుతారని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు నాగేల్లి సుధాకర్, బచ్చు శ్రీనివాస్, డొగిపర్తి సంతోష్, పొలు నాగయ్య, శివకుమార్, నరేందర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేను ప్రజా ధనాన్ని లూటి చేసే నాయకున్ని కాదు

**గుర్రంపోడ్, ఆగస్టు28, ప్రభాతవార్త:** నేనుప్రజా ధనాన్ని టూటీ చేసే నాయకుడిని కాదు అని జెడ్పిటిసి గాలి సరిత రవికుమార్ అన్నారు. మాది 60 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర గల కుటుంబమని మా కుటుంబము ప్రజాధనమును లూటీ చేసి జైలుకు వెళ్ళిన దాఖాలాలు లేవని జెడ్పిటిసి గాలి సరిత రవికుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2014లో ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం నోముల నర్సింహ్మాయ్య టికెట్ కేటాయించడంతో ఆనాడే ప్రభుత్వానికి మేము విజ్ఞప్తి చేసినాము లోకల్ అభ్యర్థులకు టికెట్ కేటాయించాలని మూకుమ్మడిగా కోరడంతో అందర్నీ బుజ్జగించటం వల్ల ఆనాడు నోముల నర్సింహ్మాయ్యను గెలిపించాము. ఆయన రెండు సంవత్సర కాలంలో మండలానికి అభివృద్ధిపనులు కేటాయించకపోవడంతో మండల అభివృద్ధి పథంలోకి వెళ్ళలేకపోయిందని వారి మరణానంతరము వారి కుమారుడు నోముల భగత్ గెలిపించడంతో వారు నియోజకవర్గంలో కనీసం వార్డు మెంబర్‌కు గెలవలేని నాయకులను అడ్డం పెట్టుకొని చిల్లర రాజకీయాలను చేస్తూ నోముల భగత్ మాఅన్న అని గ్రామాలలో అమాయక ప్రజల భూములను దోచుకుంటూ భూ కబ్జాలకు పాల్పడుతున్నారని వారి కార్యకర్తలమని ఎన్నికల ముందు వచ్చిపోయే నాయకులు మేము మండలంలో పదివేలమెజార్టీతో నోముల భగత్‌ని గెలుస్తామని మాయమాటలతో చెప్పి బిఆర్ఎస్ పార్టీని భ్రస్టు పట్టిస్తున్న వారి మాటలను ప్రజలు ఎవరు నమ్మరని ప్రజల ప్రజాదారణలేని నాయకులు ఎంత మందిఉన్నా నోముల భగత్ గెలిపించలేరన్నారు. ఈకార్యక్రమంలో



బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశంగోపాల్‌రెడ్డి, మాజీమండల పార్టీ అధ్యక్షుడు గుండెబోయినకిరణ్ యాదవ్, సర్పంచులు మస్రత్ సైదిమియా, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు జక్కల భాస్కర్ లింగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దస్రునాయక్, పాల్వాయి కరుణ సీనయ్య, నాయకులు వెంకటాపురం అచ్చాలు, మేకల వెంకన్న, మారపాక గిరి, బొడ్డుపల్లి రాంబాబు, కట్టబోయిన యాదయ్య, కుంటిగోర్ల లింగస్వామి, వనమాల చక్రపాణి, ఇంటి గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం : దైద రవీందర్

**నకిరేకల్, ఆగస్టు 28 ప్రభాతవార్త :** టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఇచ్చే బీఫామ్‌తో పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకత్వంలో నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని కాంగ్రెస్ నకిరేకల్ నియోజవకర్గ ఇంచార్జి దైద రవీందర్ అన్నారు. నకిరేకల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నకిరేకల్ నియోజకవర్గంలో ఐదు సంవత్సరాలుగా పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్‌ను పటిష్టం చేశామన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ ఏ సంక్షేమ పథకమైన ఏ ప్రభుత్వ కార్యాలయంలో అయిన బిఆర్ఎస్ కార్యకర్తలదే రాజ్యం అన్నట్లు పాలన చేసి సామాన్యులకు ఎలాంటి లబ్ది చేకూరకుండా రజాకర్ల పాలన చేశారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో గార్లపాటి రవీందర్‌రెడ్డి, సాయిరెడ్డి, జానిపాషా, పోతుల యాదగిరి, రియాజ్‌ఖాన్, యూసుఫ్, అబ్దుల్ మజీద్, రాజశేఖర్, ప్రసాద్, సతీష్, నక్షత్, మహేష్, సైదులు, వెంకటేష్, సాయి, ప్రభు, ముత్యాలు తదితరులు ఉన్నారు.



# విస్తృతంగా రావెప్ కార్యక్రమాన్ని నిర్వహించిన విద్యార్థినిలు

**- రైతులకు వ్యవసాయాభివృద్ధికికై అవగాహన, సూచనలు**

**- ఆకట్టుకున్న గ్రామీణ సామాజిక చిత్రపటం ద్వారా విశ్లేషణ**



**మోత్కూరు, ప్రభాతవార్త :** మోత్కూరు మండల పరిధిలోని అనాజిపురం గ్రామపంచాయతీలో ప్రాథమిక పాఠశాల ప్రాంగణం వద్ద రావెప్ (రూరల్ అగ్రికల్చరల్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ ప్రోగ్రాం)లో భాగంగా విద్యార్థినిలు గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రావెప్ విద్యార్థినిలు గ్రామంలోని వీధుల గుండా తిరుగుతూ ఏమేమి వనరులు ఉన్నాయో గుర్తించిన అనంతరం స్కూల్ ఆవరణలో ప్రజలందరి భాగస్వామ్యంతో గ్రామీణ సామాజిక చిత్రపటాన్ని రకరకాల రంగులతో వేశారు. అదేవిదంగా గ్రామంలోని వివిధ ప్రభుత్వ సంస్థలను వీటి దూరాన్ని తెలిపే చపాతి చిత్రపటాన్ని గీసారు. తదుపరి గ్రామ ప్రజలందరికి రావెప్ విద్యార్థినిలు తయారు చేసి తీసుకు వచ్చిన పంటలు, పంట రకాలు, కోతుల వలన కలుగుతున్న నష్టాలు, సాగు చేస్తున్న భూమిలో పంటల వారీగా శాతాలు, పంటలకు కలిగే చీడపీడల సంబంధించిన చార్జ్‌లను గోడలపై అతికించి రైతులకు అవగాహన కల్పించారు. గ్రామీణ సామాజిక చిత్రపటంలో రోడ్లు, గుడి, బడి, మినీ బ్యాంక్, ట్యాంకులు, రైతు వేదిక, అంగన్‌వాడీ, పాలకేంద్రం, ఇండ్లు, పండలు, పోస్ట్ ఆఫీస్, చెరవుఉ, గ్రామపంచాయతీ కార్యాలయం, పల్లె ప్రకృతి వనం, వైకుంఠ దామం, నర్సరీ లాంటి వన్ని వివిధ రంగులతో ప్రజల భాగస్వామ్యంతో గీశారు. మోత్కూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారి టీ.గోపినాథ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో రావెప్ విద్యార్థినిలు ధరణి, శిరీష, నాగసాయిమౌనిక, సునైన, మిస్బాసుల్తానా, ఏఈవో గోపినాథ్, హెచ్.ఎం.మల్లయ్య, రైతు బంధు సమితి సమన్వయ కర్త సత్యనారాయణ, సర్పంచ్ లక్ష్మీయాదయ్య, రైతులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ గ్రీవెన్స్‌డే కార్యక్రమానికి 9 ఫిర్యాదులు

**- ఫిర్యాదుదారులతో మాట్లాడిన జిల్లా ఎస్పీ**



**సూర్యాపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :** తక్షణమే చర్యలు తీసుకుని బాధితులకు అండగా ఉండాలని, బరోసా కల్పించాలని పోలీసు సిబ్బందిని ఆదేశించిన ఎస్పీ .ప్రజల సౌకర్యార్థం జిల్లా పోలీస్ కార్యాలయం నందు పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి 9 మంది ఫిర్యాదుదారులు రాగా, ఫిర్యాదుదారులతో ఎస్పీ మాట్లాడి వారి ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని బాధితులకు భరోసా కల్పించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఫోన్ ద్వారా ఎస్పీ ఆదేశించారు.

# బస్సుల సంఖ్యను పెంచాలి

**నార్కట్‌పల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త:** వివిధ ప్రాంతాల నుండి నార్కట్‌పల్లికి, నార్కట్‌పల్లి నుండి వివిధ గ్రామలకు వెళ్ళే బస్సు సర్వీసుల సంఖ్యను పెంచి విద్యార్థులకు, గ్రామస్థులకు వెలుసుబాటుగా ఉంటుందని, వెంటనే ఇదివరకులాగా సెటిల్ బస్సులను అందుబాటులోకి తేవాలని కోరుతూ నార్కట్‌పల్లి డిపో మేనేజర్ ఎమ్.వెంకమ్మ గారికి సమాచార హక్కు కార్యకర్తలు ఎండి.షబ్బీర్ హుస్సేన్, అద్దంకి శ్రీశైలం చారిలు వినతి పత్రాన్ని అందించారు. నల్లగొండ, హైద్రాబాదులనుండి వచ్చే బస్సులు వేళకు రాకపోవడంతో ఆయా ప్రాంతాలకు వెళ్ళే విద్యార్థులు, వృద్ధులు, చిన్నారులకు ఇబ్బందులు ఎదురవడంతో పాటు సమయానికి చేరుకోలేక పోతున్నాయని దంతో ప్రజలు అనేక విధాలుగా సమస్యను ఎదుర్కోంటున్నారు కావున వెంటనే డిపో నుండి నల్లగొండ, మరియు వివిధ గ్రామాలకు వెళ్ళే బస్సులను పెంచాలని కోరారు.



# టిఎస్ ఐపాస్ కింద పరిశ్రమల స్థాపనకై వచ్చిన దరఖాస్తులను త్వరగా ఆమోదించాలి: జిల్లా కలెక్టర్



ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:
టిఎస్ ఐపాస్ కింద పరిశ్రమల స్థాపనకై వచ్చిన దరఖాస్తులను అన్ని అర్హతలతో ఉన్నట్లయితే సాధ్యమైనంత త్వరగా ఆమోదించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటి, టిఐపాస్ కమిటి సమావేశంలో ఆయన టిఎస్ ఐపాస్ కింద పరిశ్రమల స్థాపన అనుమతికై వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ టిఎస్ ఐపాస్ కింద పరిశ్రమల స్థాపనకు సుమారు 20శాఖలు అనుమతులు ఇవ్వవలసి ఉంటుందని సింగిల్ విండో పద్ధతిన వీటన్నిటికి అనుమతులు ఇస్తున్నందున అన్ని దరఖాస్తులు సక్రమంగా ఉన్నట్లయితే అలాంటి వాటికి ఎలాంటి ఆటంకాలు లేకుండా సాధ్యమైనంత త్వరగా అనుమతించాలని చెప్పారు. ఆయా శాఖల లాగిన్‌లో దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా చూసుకోవాలని తెలిపారు. కాగా టిఎస్ ఐపాస్ కింద 12 దరఖాస్తులు రాగా ఆయా శాఖల అధికారులు వాటిని పరిశీలించి పెండింగ్ దరఖాస్తులను ఆమోదం తెలుపాలని కలెక్టర్ కోరారు. టి ప్రయిడ్ కింద వచ్చిన 153 అర్హత గల దరఖాస్తుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు ఔత్సాహిక ఎస్‌సి, ఎస్‌టి దివ్యాంగ పారిశ్రామిక వేత్తలకు ఇచ్చే సబ్సిడీ శాతం విషయమై బ్యాంకర్లతో పూర్తిస్థాయిలో సమీక్షించిన తర్వాత ఆమోదించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు హేమంత్ కేశవ్‌పాటిల్, జె. శ్రీనివాస్, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వర్‌రావు, ఏడి. గణేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడిఎల్ శ్రీనివాస్ నాయక్ హాజరయ్యారు.

# ఈదురుగాలులకు రహదారిపై కూలిన చెట్టు



నడిగూడెం, ఆగస్టు 28 ప్రభాతవార్త
మండలంలోని రామాపురం గ్రామంలో సోమవారం సాయంత్రం వీచిన ఈదురుగాలులకు రహదారిపై చెట్టు కూలింది. దీంతో రాకపోకలకు ఇబ్బంది కలగడంతో స్థానికులు, గ్రామపంచాయితీ సిబ్బంది రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్టును తొలగించే చర్యలు చేపట్టారు. ప్రధాన రహదారి కావడంతో నిత్యం ఎన్నో వాహనాలు వచ్చి వెళ్తుంటాయి. ఈ క్రమంలో చెట్టు రోడ్డుపై కూలడంతో కొంత మేరకు ట్రాఫిక్ స్తంభించింది. స్థానికులు, గ్రామపంచాయితీ సిబ్బంది రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్టును తొలగించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు.

# లీకవుతున్న మిషన్ భగీరథ పైప్‌లైన్



నడిగూడెం, ఆగస్టు 28 ప్రభాతవార్త
మండల కేంద్రమైన నడిగూడెం ప్రధాన రహదారిపై మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకవడంతో నీరు వృధాగా పోతుంది. గత రెండు రోజుల నుండి పైప్‌లైన్ లీకవుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రధాన రహదారిపై నీరు ప్రవహిస్తుంది. రోడ్డు బురదమయంగా మారడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. అధికారులు స్పందించి పైప్‌లైన్ లీకేజి కాకుండా నియంత్రించాలని పలువురు కోరుతున్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను వేగవంతం చేయాలి

## సెప్టెంబర్ 15లోగా హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేయాలి : ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:
వివిధ వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు సకాలంలో అందించి లబ్ది చేకూరేలా ప్రత్యేక చొరవ చూపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కలెక్టర్లకు సూచించారు. సోమవారం సాయంత్రం హైద్రాబాద్ నుండి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ఆసరా పెన్షన్లు, తెలంగాణకు హరితహారం, బిసిలు,మైనార్టీలకు ఆర్థిక సహాయం, నోటరీ భూముల క్రమబద్దీకరణ, గొర్రెల పంపిణీ,గృహలక్ష్మి, కారుణ్య నియామకాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సిఎస్ శాంతికుమారి సమీక్ష నిర్వహించారు. సెప్టెంబర్ 15లోగా జిల్లాలకు కేటాయించిన హరిత లక్ష్యాన్ని పూర్తి చేయాలని తెలిపారు. దశాబ్ది సంపదవనాల లక్ష్యాన్ని పూర్తి చేయాలని తెలిపారు. ఆసరా పెన్షన్ దరఖాస్తులు పెండింగ్ లేకుండా తక్షణమే పరిశీలించి అర్హుల జాబితాను ఆమోదం కోసం పంపించాలని సిఎస్ సూచించారు. గృహలక్ష్మీపథకం కింద ఇప్పటివరకు దరఖాస్తులు వెరిఫికేషన్‌పూర్తి చేసి అర్హుల జాబితాను అప్లోడ్ చేయాలని సిఎస్ సూచించారు. ఈవీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ జిల్లాకు రెండవ విడత గొర్రెల పంపిణీకి గొర్రెల ప్రొక్యూర్‌మెంట్‌కు 4టీమ్‌లు ఏర్పాటు చేసినట్లు కొత్తగా 4టీమ్‌లు ఏర్పాటుచేసి పంపిణీ ప్రక్రియ వేగవంతం చేస్తామని తెలిపారు.

**అధికారులతో సమావేశం**

అనంతరం అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ తెలంగాణకుహరిత హారంలో జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను, సంపద వనాలు లక్ష్యం15 రోజుల్లో పూర్తిచేయాలని, సంపద వనాలు 90శాతం పూర్తి అయినట్లు చిన్న మొక్కలకు బదులు, పెద్దమొక్కలు నాటాలని సూచించారు. ఆసరాపెన్షన్‌లు చనిపోయిన స్థానంలో కుటుంబంకు మంజూరు ప్రక్రియ 3రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఈవీడియోకాన్ఫరెన్స్ లో అదనపుకలెక్టర్‌లు హేమంత్ కేశవ్‌పాటిల్, జె.శ్రీనివాస్,డిఎఫ్ఓ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.







# పార్లమెంటు ఇంచార్జ్ అధికార ప్రతినిధిగా రవిచంద్ర

రామన్నపేట, ఆగస్టు28 ప్రభాతవార్త
భువనగిరి పార్లమెంటు పరిధి కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ అధికార ప్రతినిధిగా మండలానికి చెందిన మేడి రవిచంద్ర ఎన్నికయ్యారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రేస్ ఆదేశాల మేరకు టి.పి.సి.సి ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సోమవారం ఈ మేరకు ఉత్తర్వులు అందించారు. ఈ సందర్బంగా రవిచంద్ర మాట్లాడుతూ పార్లమెంటు పరిధిలో ఉన్న ప్రతీ జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుల సూచనలతో, అసెంబ్లీ నియోజకవర్గ నాయకులతో, కార్యకర్తల సమన్వయంతో ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. ఇప్పటికే నిర్మల్ జిల్లాకు పార్టీ ఇంచార్జ్‌గా పనిచేస్తున్నాని నాపై నమ్మకంతో మరింత బాధ్యతలను అధిష్టానం అప్పగించిందని తెలిపారు. అనునిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కాంగ్రేస్ పార్టీ పటిష్టతకు పాటుబడుతూ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని నా ఎన్నికకు సహకరించిన భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన

## ఎమ్మెల్యే రవీంద్రకుమార్



దేవరకొండ, 28ఆగష్టు,ప్రభాతవార్త:
దేశంలోనే బిఆర్ఎస్ పార్టీ తిరుగులేని శక్తిగా అవతరించిందని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పిఏపల్లి మండలం వద్దిపట్ల గ్రామానికి చెందిన వార్డు సభ్యులు వందు పాషాతో పాటు 100మంది ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరినవారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ సర్కార్ పాలన సాగిస్తోందని,రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ దేశమంతా ఆదరించాలని సిఎం కెసిఆర్ ముందుకు వెళుతున్నారని అన్నారు. ప్రతి బిఆర్ఎస్ కార్యకర్తకు పార్టీ నిరంతరం అండగా ఉంటుందని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. గ్రామాల అభివృద్ధితోపాటు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని,రైతులకు రైతుబీమా, రైతుబంధు, వంటి చారిత్మాక పథకాలు దేశానికేదిక్సూచిగా మారాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వంగాల ప్రతాప్‌రెడ్డి పిఏసిఎస్ ఛైర్మన్ వెలుగురి వల్లపురెడ్డి, వైస్ ఎంపిపి అర్వపల్లి నరిసింహ బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తోటకూరి పరమేష్, ఎర్ర యాదగిరి, రాయనబోయిన శ్రీను , శ్రీనివాస్‌రెడ్డి, సుదాకర్ గౌడ్, కుంటిగోర్ల అంజయ్య,వెంకన్న, దున్న ముత్యాలు,పాల్గొన్నారు.

# విద్యార్థులకు సహాయ సహకారు అందిస్తా : ఎంపిపి



నకిరేకల్,ఆగస్టు 28 ప్రభాతవార్త : నిరుపేద విద్యార్థులకు, ఉత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తానని ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు అన్నారు. నకిరేకల్‌లోని జెడ్పిహైస్కూల్‌లో ఎస్ఎస్‌సి ఫలితాలలో ప్రతిభ కనబరిచి 9.8 గ్రేడ్ పాయింట్లతో మొదటి స్థానంలో నిలిచి బాసర ట్రిబుల్ ఐటిలో సీటు సాధించిన జి.ప్రజలకు రూ.10వేలు, 9.5 గ్రేడ్ పాయింట్లు సాధించిన కొండ నిఖితకు రూ.5వేలు, సిహెచ్ శివనాగేంద్రకు రూ.5వేలు చొప్పున సోమవారం నగదు పురస్కారం అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ప్రజల మధ్యే ఉన్నాను..పార్టీ అవకాశం ఇస్తే బరిలో ఉంటా

## -టిపిసిసి కార్యదర్శి అమరేందర్‌రెడ్డి

*మిర్యాలగూడ క్రైం, అగస్టు 28 ప్రభాతవార్త*

ఎన్నికల్లో గెలుపు ఓటములు సహాజమని, 2018 ఎన్నికల్లో పార్టీ టికెట్ ఆశించినప్పటికీ అవకాశం రాకపోవడంతో బిసి సంఘం జాతీయ నాయకులు అర్.కృష్ణయ్య అభ్యర్థిత్వాన్ని బలపరిచి అయన విజయానికి కృషి చేశానని టిపిసిసి కార్యదర్శి అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానికంగా అయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ పటిష్టత కొరకు పనిచేయడంతో పాటు ప్రజల మధ్యనే ఉన్న తనను గుర్తించి రాబోయే ఎన్నికల్లో పార్టీ టికెట్ ఇస్తే కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తానన్నారు. 2009 నుండి తాను ప్రజాక్షేత్రంలో ఉన్నానని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు శక్తివంచన లేకుండా పనిచేశానన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పటికీ పరిస్థితుల ప్రభావం వల్ల ఫలితం తనకు అనుఅనుకూలంగా రానప్పటికీ పార్టీకి, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ 2019 స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయం కోసం కృషి చేశానన్నారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌లో చిన్న చిన్న బేధాభిప్రాయాలు సహాజమని, అధిష్టాన నిర్ణయం మేరకు నడుచుకుంటానన్నారు. రాష్ట్ర అభివృద్ధి



కాంగ్రెస్‌తోనే సాధ్యమని రాబోయే ఎన్నికల్లో అందరం సమిష్టిగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్‌రెడ్డి, చెట్టుపల్లి తమ్మన్న బాలాజానాయక్, తలకొప్పుల సైదులుమాదిగ, కంచుగట్ల లింగయ్యయాదవ్, ఎంపిటిసి బలరాంనాయక్, పెద్దమాం వీరస్వామి, వెంకట్‌రెడ్డి, దండ ప్రభాకర్‌రెడ్డి, గజ్జెల నర్సిరెడ్డి, బిక్కన్, భాస్కర్, జావిద్, ఇంద్రపల్లి బుచ్చిబాబు కృష్ణ, లక్ష్మి, లింగానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వట్టె జానయ్యపై పెట్టిన అక్రమలు వెంటనే ఎత్తి వేయాలి

## -మిర్యాలగూడ యాదవ సంఘం నాయకుల డిమాండ్

*మిర్యాలగూడ రూరల్, అగస్టు 28 ప్రభాతవార్త*

వట్టె జానయ్యయాదవ్‌పై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలంటూ మిర్యాలగూడ డివిజన్ యాదవ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని యాదవ సంఘం కమిటి సమావేశంలో పలువురు మాట్లాడుతూ సూర్యాపేటకు చెందిన డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్‌పై రాజకీయ కక్షలతో అక్రమ కేసులను పెట్టడం సరైంది కాదన్నారు. కేసులు వాపసు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట నియోజకవర్గంలో యాదవులను ఇబ్బందులకు గురి చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా యాదవ సంఘం కార్యదర్శి చిమట



శ్రీనివాస్‌యాదవ్, యాదవ సంఘం డివిజన్ అధ్యక్షులు ఎర్రయ్యయాదవ్, నాయకులు మురళీయాదవ్, నాగేశ్వర్‌రావు, చిలకల మురళీయాదవ్, సీనియర్ యాదవ సంఘం జవ్వాజి సత్యనారాయణయాదవ్, సురేష్, జ్వాల వెంకటేశ్వర్లు, లింగయ్యయాదవ్, మారయ్య, జానయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్‌శక్తి జాగరణ సమితి అధ్వర్యంలో మిర్యాలగూడ నూతన కమిటీ ఎన్నిక

*మిర్యాలగూడ క్రైం, అగస్టు 28 ప్రభాతవార్త*

హనుమాన్‌శక్తి జాగరణ సమితి అధ్వర్యంలో మిర్యాలగూడ నియోజకవర్గ సమావేశాన్ని స్థానిక జ్యోతిహాస్పిటల్ దగ్గరలోని అంజనేయస్వామి దేవాలయంలో సోమవారం నిర్వహించారు. హనుమాన్‌సేట సమితి కార్యనిర్వాహకులు రూపావత్ దస్తుగురుస్వామి, ముత్యాలుగురుస్వామి, చిన్నగురుస్వామిలు ఏర్పాటు చేసిన నియోజకవర్గ సమావేశానికి ముఖ్యఅతిథులుగా పిఠాధిపతి జయరాంగురుస్వామి, రాష్ట్ర అధ్యక్షుడు రాయపోలు మురళిగురుస్వామిలు హాజరయ్యారు. అనంతరం మండల, గ్రామ, పట్టణ నియోజకవర్గస్థాయి కమిటిలను ఎన్నుకున్నారు. జాతీయ అధ్యక్షుడు జయరాంనాయక్ మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో నాలుగు కమిటీలను ఏర్పాటు చేశామని, హిందు ధర్మాన్ని రక్షించాలని గ్రామ, పట్టణ, నియోజకవర్గాల్లో కమిటీలను వేయడం వల్ల హిందూ ధర్మాన్ని కాపాడవచ్చునన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ వారీగా కమిటీలను



ఏర్పాటు చేశామన్నారు. మిర్యాలగూడ పట్టణ కమిటి అధ్యక్షుడుగా పతాని కృష్ణ, ఉపాధ్యక్షుడుగా దాసరాజు జయరాజు, ప్రధానకార్యదర్శిగా వరకాల సురేష్, సహాయకార్యదర్శిగా శ్రీను, ప్రచార్యదర్శిగా జయరాం, సత్యంలను ఎన్నుకున్నారు.

# ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ అవగాహన సదస్సు

*రాజాపేట ప్రభాతవార్త:*

ఆరోగ్యశ్రీ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు రాజాపేట తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల కళాశాలలో సోమవారం విద్యార్థులందరికీ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ పథకం వివరాలు విద్యార్థులకు తెలియజేశారు. దరిద్రరేఖకు దిగువన ఉన్న ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందించాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. 1665 రకాల జబ్బులకు తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఐదు లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం అందించబడుతుందని ఆరోగ్య మిత్ర చాడ ప్రసందల వివరించారు. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా కిడ్నీ సంబంధిత వ్యాధులకు గుండె సంబంధిత వ్యాధులకు క్యాన్సర్ జబ్బులకు కాలు చేయి విరిగిన కిడ్నీలో రాళ్లు అపెండిక్స్ గర్భకోశ వ్యాధులకు డయాలసిస్ వంటి రకాల జబ్బులకు ఉచితంగా వైద్యం అందించబడుతుందని ఆమె వివరించారు. ప్రజలు తమ రేషన్ కార్డు ఆధార్ కార్డు తీసుకొని ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీకి అనుసంధానం ఉన్నటువంటి



హాస్పిటల్‌కు వెళ్లి ఆరోగ్య మిత్రను సంప్రదించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నరసింహచార్యులు, ఉపాధ్యాయులు ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ నాగరాజు, టీం లీడర్ వెంకట్‌రెడ్డి, ఆరోగ్య మిత్ర ప్రసందల ఆశా వర్కర్లు, కృష్ణ లీల, లక్ష్మి ప్రసన్న, మహేశ్వరి, జయ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

# ఎంసిపిఐయూ అధ్వర్యంలో అమరులకు ఘన నివాళులు

*మిర్యాలగూడ రూరల్, అగస్టు 28 ప్రభాతవార్త*




విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా చేపట్టిన ర్యాలీలో పోలీసుల తూటాలకు బలైన అమరులకు సోమవారం ఎంసిపియూ అధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మలు మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు విధానాల మేరకు పెంచిన కరెంటు విద్యుత్ చార్జీలు తగ్గించాలన్న వారిపై కాల్పులు జరపడంతో ముగ్గురు అమరులైనట్లు తెలిఆరు. ఈ కార్యక్రమంలో కాశీ, గోపి, మోహన్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీ: వ్యక్తి మృతి

*మిర్యాలగూడ క్రైం, అగస్టు 28 ప్రభాతవార్త*



గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన తుంగపాడ్ గ్రామంలో చోటు చేసుకుంది. రూరల్ ఎఎస్ఐ ఉమాపతిరావు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలం తుంగపాడ్ గ్రామానికి చెందిన బూదూరు గోపి(46) వైష్టవి వైన్‌షాపు సిట్టింగ్‌లో కార్మికుడిగా పని చేస్తున్నాడని, అదివారం రాత్రి పనులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న క్రమంలో కోదాడ-జడ్చర్ల రహదారిని దాటుతుండగా గుర్తు తెలియని వాహనం బలంగా ఢీకొట్టివెళ్లిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడని, చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా అసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు తెలిపారు. అతని భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ఎఎస్ఐ ఉమాపతిరావు తెలిపారు.

# పలువురిని పరామర్శించిన మంత్రి



*ఆత్మకూర్‌ఎస్, ఆగస్టు 28, ప్రభాతవార్త:*

సోమవారం విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మండల పరిధిలోని ఏపూరు గ్రామంలో హార్ట్‌స్ట్రోక్‌తో మరణించిన సానబోయిన మమత అంతిమయాత్రలో పాల్గొని నివాళులర్పించారు. అనంతరం నశింపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో పరామర్శించారు. అదే గ్రామంలో వార్డు మెంబర్ మూల వెంకటగిరికి గాలి బ్లాడర్‌లో స్టోన్స్ వచ్చి బాధపడుతున్నాడని తెలిసి ఇంటికి వచ్చి పరామర్శించారు. వారి వెంట జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ కొనతం సత్యనారాయణరెడ్డి, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు మరల చంద్రారెడ్డి, మార్పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ ములకలపల్లి రవి, తంగెళ్ల శ్రీనివాస్‌రెడ్డి, గుండాల నాగరాజు, అయిలయ్య, సాకాని సైదులు, యూత్ అధ్యక్షులు మూల శివ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించిన రాష్ట్ర ఎఫ్ఎల్ఎన్ మానిటరింగ్ టీమ్



**పెన్‌పహాడ్, ఆగస్టు 28 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఎఫ్ఎల్ఎన్ మానిటరింగ్‌లో భాగంగా సోమవారం నల్లగొండ డైట్ కళాశాల ఆధ్వర్యంలో మండలంలోని మున్యాతండా ప్రాథమిక పాఠశాల, దోసపహాడ్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా మూడవ తరగతి విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులు ధారాళంగా చదవడం, తప్పులు లేకుండా వ్రాయడం, పరిశీలకులు అడిగే ప్రశ్నలకు జవాబులివ్వడం తదితర అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు షేక్ రేష్మ, ఆసియా, ఎంఈవో రవి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకన్న, ప్రధానోపాధ్యాయులు ఆచారి, రాములు, సిఆర్‌పిలు సైదయ్య, నాగు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**ప్రభాతవార్త, సూర్యాపేట**

కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. భూ సమస్యలపై 35 ధరఖాస్తులు, మిగిలిన శాఖలకు సంబంధించి 13 ధరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకట్రావ్ మాట్లాడుతూ వచ్చిన ఫిర్యాధులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. 48 ధరఖాస్తులు ప్రజావాణిలో రాగా ఆయా శాఖల అధికారులకు పంపారు. భూ సమస్యలపై వచ్చిన ధరఖాస్తులను పరిష్కరించే ందుకు ప్రభుత్వం కొత్త మాడ్యూల్స్ ప్రవేశపెట్టిందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని తహసీల్దార్ కార్యాలయాల్లో పనిచేస్తున్న స్వీపర్లకు వేతనాలు ఇవ్వకపోవడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వేతనాలు చెల్లించాలని ఆదేశించారు. ఈ నెల 31 వరకు అన్ని శాఖలను నూతన కలెక్టరేట్ కార్యాలయంలో మార్చాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకటరెడ్డి, ప్రియాంక, డిఆర్‌డిఎ పిడి కిరణ్‌కుమార్, జడ్పీ సీఈవో సురేష్‌కుమార్, డిపివో యాదయ్య, డిఎఫ్‌వో సతీష్‌కుమార్, డిటిడివో శంకర్, సిటివో వెంకటేశ్వర్లు, డిడబు ్ల్యవో జ్యోతిపద్మ, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ దయానందరాణి, డీఈవో అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



**పెన్‌పహాడ్, ఆగస్టు 28 ప్రభాతవార్త**

ప్రతి ఖాతాదారుడు ప్రధాన మంత్రి జీవనజ్యోతి భీమా యోజన, ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలను చేయించుకుని ఆర్థిక రక్షణ పొందాలని బ్యాంకు మేనేజర్ పి, వెంకటేశ్వర్లు, ఫీల్డ్ ఆఫీసర్ కె. జగదీష్‌కుమార్ పేరొ ్కన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్ వికాస్ బ్యాంకు సౌజన్యంతో ఖాతాదారులకు ఎటిఎం వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని, వాటి మూలంగా కుటుంబానికి రక్షణ ఉంటుందని తెలిపారు. గ్రామంలో ప్రతి ఒక్కరు బ్యాంకులో ఖాతాలు తీసుకుని లావాదేవీలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ కె. రమ్య, అకౌంటెంట్ ప్రశాంత్, బ్యాంకు మిత్ర ఒగ్గు సుధ, ఖాతాదారులు సురుగు ప్రవీణ్, బిక్కంసాహెబ్, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

## మొలుగూరి వెంకయ్య మృతి పట్ల నాయకుల సంతాపం



**పెన్‌పహాడ్, ఆగస్టు 28 ప్రభాతవార్త**

మండల పరిధిలోని తంగెళ్లగూడెం గ్రామానికి చెందిన సీపీఎం నాయకులు మొలగూరి వెంకయ్య మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు సోమవారం ఆయన భౌతికకాయంపై పార్టీ జెండా, పుష్పగుచ్చాన్ని ఉంచి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమి ్మన సిద్ధాంతం కోసం పార్టీ జెండాను చేతబట్టి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడారన్నారు. తన చివరి శ్వాస వరకు పార్టీలోనే ఉంటానని, తాను చనిపోతే తన భౌతికయాయంపై పార్టీ జెండా కప్పాలని చివరి కోరికగా కోరడం ఆయనకు పార్టీపై ఉన్న ప్రేమ, అభిమానానికి నిదర్శనమన్నారు. వెంకయ్య నేటి యువతరానికి ఆదర్శమని, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని యువత ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చినపంగి నర్స య్య, వీరబోయిన రవి, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం. రాంబాబు, సిపిఎం మండల కార్యదర్శి రణపంగి కృష్ణ, మండల కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు, గుర్రం గోపాల్‌రెడ్డి, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, కొండమీది రాములు, మొలుగూరి సోమయ్య, సుధాకర్, అబ్బగాని భిక్షం, నందిగామ సైదులు, కొండమీది గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## వట్టె జానయ్యపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

**సూర్యాపేట రూరల్, ఆగస్టు 28 ప్రభాతవార్త**

ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్‌పై జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని తెలంగాణ గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి అన్నారు. సోమవారం స్థానిక మల్లు వెంకటనరసింహారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్‌పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే తొలగించాలని కోరారు. సూర్యాపేట నియోజకవర్గంలో వట్టె జానయ్యయాదవ్ తనకు పోటీగా వస్తున్నారని మంత్రి జగదీష్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారకు. ఒక్క రోజులోనే వట్టె జానయ్యపై 71 కేసులు పెట్టడమనేది భారతదేశంలోనే ఎక్కడా జరగలేదన్నారు. తక్షణమే జానయ్యయాదవ్‌పై పెట్టిన కేసులను తొలగించాలని హెచ్చరించారు. మంత్రి జగదీష్‌రెడ్డిని గెలిపించడానికి ఉపయోగపడిన జానయ్య పోటీ చేయడానికి అర్హుడు కాదా అని ప్రశ్నించారు. జానయ్య అక్రమాలు చేసి ఉంటే ఇన్ని రోజులు ఎందుకు చర్యలు తీసుకోలేకపోయారని ప్రశ్నించారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అమాయక ప్రజలను రెచ్చగొడుతున్న జగదీష్‌రెడ్డిని మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని కోరారు. లేని యెడల జిల్లా వ్యాప్తంగా మేకలు, గొర్రెల పెంపకందారులను, గొల్ల, కురుమలను కలుపుకుని మంత్రి ఇంటిని ముట్టడిస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు కడెం లింగయ్య, కంచుగట్ల శ్రీనివాస్, కదారి లింగయ్య, గోపనబోయిన రవి, బొల్లం సంజీవ తదితరులు పాల్గొన్నారు.




# సూర్యాపేట వార్త

## నేటి వ్యర్థమే రేపటి కొరత: సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థులు



**పెన్‌పహాడ్, ఆగస్టు 28 ప్రభాతవార్త**

మండలంలోని దూపహాడ్ గ్రామంలో శక్తి ఆదా చేసుకోవడంపై సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థులు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా విద్యుత్ ఆదా చేసుకోవడం గురించి వివరించారు. సౌరశక్తి యొక ్క ప్రాముఖ్యతను తెలియజేశారు. సౌరశక్తి వినియోగించడం ద్వారా విద్యుత్ ఆదా చేసుకుని భవిష్యత్ తరాలకు అందజేయవచ్చని వారు తెలిపారు. విద్యుత్ ఆదా చేసుకునే పరికరాల్లో జనతా ఫ్రిడ్జ ఇది విద్యుత్ అవసరం లేకుండానే కూరగాయలు, పండ్లు, నిల్వ ఉంచడంలో ఉపయోగపడుతుందన్నారు. సోలార్ డ్రయర్ ఇది ధాన్యాలు, కూరగాయలు ఎండబెట్టుకోవడంలో సహాయపడుతుంది. అంతే కాకుండా దుమ్ము నుండి కాపాడుతుంది. అలాగే సోలార్ వీధి దీపాలు, సోలార్ మోటార్ గురించి మోడల్ రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో వీరు శక్తి ఆదా చేసుకోవడం కోసం కొన్ని తెలియజేశారు. శక్తి ఆదా చేయడంలో నో లోడ్ స్కోర్ ముఖ్య పాత్ర వహిస్తుందని చార్టుల రూపంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు మనాగ్న, శ్వేత, దీపికరెడ్డి, దివ్య, వైష్ణవి, శివాని, భాగ్యశ్రీ, శారా ్వణి, గ్రామ ప్రజలు ఆర్తి శ్రీనివాస్, సరిత, కవిత, లింగమ్మ, పద్మ, విజయలక్ష్మి, పుష్పమ్మ, సుజాత, సూర్యనారాయణ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ

**ప్రభాతవార్త, సూర్యాపేట**



బేటీ బచావో బేటీ పడావోకు జిల్లాలో అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. అందుకు సంబంధించిన గోడప్రతులను సోమవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా, విద్య సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు. బేటీ బచావో బేటీ పడావో పథక ఉద్దేశ్యాన్ని తెలియజేశారు. బడి మానేసిన పిల్లల సంఖ్యను తగ్గించాలని సంస్థాగత కాన్పులను 95 శాతానికి మించి పెంచాలని జనన పూర్వ సంరక్షణకు ప్రథమ త్రైమాసికంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నమోదు శాతాన్ని పెంచడమే ఈ పథక ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ జ్యోతి పద్మ, ఇంచారి ్జ డిఎంహెచ్‌వో హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ గ్రీవెన్స్‌డేకు 9 ఫిర్యాధులు



**సూర్యాపేట కల్చరల్, ఆగస్టు 28 ప్రభాతవార్త**

ప్రజల సౌకర్యార్థం జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి తొమ్మిది మంది ఫిర్యాధుదారులు రాగా ఎస్పీ ఫిర్యాధుదారులతో మాట్లాడి వారి ఫిర్యాధులను పరిశీలించి ఫిర్యాధులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, భాదితులకు భరోసా కల్పించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఫోన్ ద్వారా ఎస్పీ ఆదేశించారు.

# సకాలంలో వడ్డీ చెల్లించి పంట రుణాలను రెన్యువల్ చేసుకోవాలి

## -రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ అధ్యక్షులు అశోక్‌రెడ్డి

మోత్కూరు, ప్రభాతవార్త :

రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ మోత్కూరు 19వ కార్యవర్గ సమావేశం సోమవారం సంఘ అధ్యక్షులు కంచర్ల అశోక్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ .. సంఘ సభ్యులందరూ పంట రుణాల వడ్డీ సకాలంలో చెల్లించి తమ అప్పులను రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు. ఇప్పటి వరకు 469 మంది రైతులకు గాను రూ.1,82,09,152లు పంట రుణాలను అప్పులు మాఫీ అయ్యిందని, ఇందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. సంఘ సర్వసభ్యసమావశం సెప్టెంబర్ 25,2023న నిర్వహించడం జరుగుతుందని, అదే రోజున సంఘ కార్యాలయం ఆవరణ స్థలంలో 7 షెట్టర్స్ (మడిగెలు) 500 మెట్రిక్ టన్నుల గోదాము నిర్మాణ భూమి పూజ, శంకుస్థాపన పూజ కార్యక్రమం



జరుగుతుందని తెలిపారు. ఈ కార్యవర్గ సమావేశంలో డైరెక్టర్‌లు సామ పద్మారెడ్డి, జీట్ట లక్ష్మయ్య, తాల్లిపల్లి స్వామి, కారుపోతుల ముత్తయ్య, దేవసరి రాములు, బుషిపాక సుజాత, సంఘ కార్యదర్శి కే.వరలక్ష్మి పాల్గొన్నారు.

# ఇంటర్ స్కూల్ ఛాంపియన్ షిప్‌లో పవిత్రాత్మ విద్యార్థుల

వలిగొండ, ప్రభాతవార్త :

నేషనల్ స్పోర్ట్స్ సందర్భంగా ఆదివారం బీబీనగర్ వెంకిర్యాల గ్రామంలో సాయిమోహిత్ మెమోరియల్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే ఇంటర్ స్కూల్ ఛాంపియన్ షిప్ పోటీలలో స్థానిక పవిత్రాత్మ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపరిచగా విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా స్పోర్ట్స్ డెవెలప్‌మెంట్ అధికారి ధనంజయ మాట్లాడుతూ .. గతంలో కూడా ఈ స్కూల్ విద్యార్థులు జాతీయ రాష్ట్ర స్థాయిలో విజయబాహుటా ఎగురవేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, జాయింట్ సెక్రటరి బోనగిరి ముత్యాలు, రాచకొండ నర్సింహా, విద్యార్థిని,



విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో గ్రామ సర్పంచ్ పోగుల ఆంజనేయులు ఆధ్వర్యంలో సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ వారు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు మెంబర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో 125 మందికి షుగర్, బీపీ టెస్టులు నిర్వహించారు. ఆపరేషన్ అవసరమున్న వాళ్ళ 45 మందిని రిఫర్



చేసినట్లు వీరిని మెడిసిటీ హాస్పిటల్‌కు తరలించి ఉచిత ఆపరేషన్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిర కార్యక్రమంలో డాక్టర్లు యమున, వైష్ణవి, శ్రీకృష్ణ, మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, చేరాలు పాల్గొన్నారు.

# రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం

తుర్కపల్లి ప్రభాతవార్త:



రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామంలోని 18 మంది లబ్ధిదారులకు సోమవారం ఎంపీపీ భూక్యాసుశీల రవీందర్ నాయక్, జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్‌లు గొర్రెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, సర్పంచ్ వాణిశ్రీ, అమరసింహారెడ్డి, ఉపసర్పంచ్ గుగులోతు చందర్ నాయక్, గొర్రెల మేకల సంఘం అధ్యక్షుడు శ్రీశైలం, పశువైద్యాధికారి డాక్టర్ జనార్ధన్, పశు వైద్య సిబ్బంది శేఖర్, రాఘవేందర్, శంషాద్దీన్, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## -అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భువనగిరి ప్రభాతవార్త:



ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేటు సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 30 ఫిర్యాదులను స్వీకరించారు. ఇందులో రెవెన్యూ శాఖ 25, ఎస్సీ కార్పొరేషన్, జిల్లా పంచాయతీ శాఖ, మున్సిపల్ గ్రామీణాభివృద్ధి పొల్యూషన్ శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రాజు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

యాద్రాద్రి భువనగిరి వార్త

# ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల కంప్యూటీకరణకు ఆమోదం తెలిపిన చైర్మన్

తుర్కపల్లి ప్రభాతవార్త:



రైతులకు ప్రయోజనం కొరకు చిన్న, సన్నకారు రైతులు పారదర్శక సామర్ధ్యం విశ్వనీయతను పెంపొందించి పంచాయతీ స్థాయిలో డెలివరీ సర్వీస్ పాయింట్‌గా మార్చేందుకు పిసిఎస్‌లకు అవకాశము కల్పించుటకు ఉపయోగంగా ఉంటుందని పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సంఘంలో పనిచేస్తున్న భాగ్యమ్మకు ట్రైనింగ్ కొరకు అనుమతి పత్రాన్ని అందజేశారు. ఏడు రోజుల ట్రైనింగ్‌లో సందర్శనలో భాగంగా సంఘం యొక్క ఆర్థిక స్థితి ఎదుగుదల, సంఘం అనుసరించు విధానాలు, ఉత్తమ పద్ధతులను, అడ్డంకులను అధిగమించడానికి అనుసరించిన వ్యూహాలను తెలుసుకోని సొసైటీలో ఒక వారం యొక్క లావాదేనులు తెలుసుకోవడం, ఎస్టీ ఎల్టి లోన్స్ మంజూరు విధానాలను, భాగ్యమా తెలుసుకోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. రైతుల కోసం పెట్రల్ బంక్ ఏర్పాటు, ఉద్యోగ అవకాశాలు రైస్ మిల్లు ద్వారా సొంత ప్రాంతంలో లబ్ధి పొందాలని, సూపర్ మార్కెట్ ఏర్పాటు చేసుకొని రైతుల శ్వాసక్తితో నిలబడే అంశాలను సంఘమునకు సలహా సూచనలు అందజేస్తున్నట్లు తెలిపింది. ఈ సందర్శనకు డైరెక్టర్లు, రైతు సంఘం సభ్యులు ప్రతి ఒక్కరూ సహకరించినట్లు తెలిపారు.

# క్యాట్కో రాష్ట్ర జాయింట్ సెక్రటరిగా పోచం సోమయ్య ఎన్నిక

మోత్కూరు, ప్రభాతవార్త :



తెలంగాణ వినియోగదారుల సంఘాల సమాఖ్య (క్యాట్కో) రాష్ట్ర జాయింట్ సెక్రటరిగా పోచం సోమయ్యను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఆదివారం హైద్రాబాద్‌లోని రాఘవరత్న టవర్ ఆడిటోరియంలో తెలంగాణలోని 33 జిల్లాల వినియోగదారుల సంఘాల అధ్యక్షులు హాజరై ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ .. మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వినియోగదారుల సంఘాలను బలోపేతం చేయుటకు తన వంతు కృషి చేస్తానని, వినియోగదారుల సంఘాల నాయకులకు శిక్షణ శిభిరాలు చైతన్య సదస్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న రాష్ట్ర వినియోగదారుల సంఘాల అధ్యక్షులందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

మోటకొండూర్ ప్రభాతవార్త:

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పైళ్ళ ఇందిర అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ వీరస్వామి తెలిపారు. సమావేశానికి వివిధ శాఖల అధికారులు పాల్గొని నివేదికలు సమర్పించాలని, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు హాజరు అవుతారని ఆయన అన్నారు.

## మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోల నాగేశ్వరరావు

*హుజూర్‌నగర్ ఆగస్ట్ 28 ప్రభాతవార్త*

మున్నూరు కాపుసంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన కోల నాగేశ్వరరావు ఎన్నికయా ్యరు. సోమవారం హైద్రాబా

ద్‌లో జరిగిన మునూ ్నరు కాపుసంఘం ప్లీనరీలో రాష్ట్ర కార్యాలయంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్యపటేల్ చేతుల మీదుగానాగేశ్వరరావుకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు కలుపుకుంటూ అభివృద్ధివైపు పయనించాలన్నారు. కాపుల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానన్నారు. గతంలో రా ష్ట్ర కార్యదర్శిగా, ప్రస్తుతం రెండోసారి



కార్యనిర్వాహక కార్యదర్శిగా అవకాశం కల్పించిన కొండా దేవన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్లేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు తుమ్మగోటి కార్తీక్,మహేందర్‌నాయుడు రాము,

## వట్టె జానయ్యయాదవ్‌పై అక్రమ కేసులు ఎత్తివేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 28 ప్రభాతవార్త*

డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ ్యయాదవ్‌పై కక్షపూరితంగా పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని యాదవ సంఘం జిల్లా నాయకులు యల్లావుల రమేష్ అన్నారు. సోమవారం యాదవ సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్రమ కేసులు బనాయించడాన్ని యాదవ సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. గత 10 సంవత్స రాలనుండి ఎన్నడు లేని కేసులు ఇపుడు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి మాట్లాడే స్వేచ్ఛ ఉంటుందని, దానిని హరించడం భావ్యం కాదన్నారు. వెంటనే జానయ్యయాదవ్‌పై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట నాయకులు యల్లావుల రాముయాదవ్, మాజీ కౌన్సిలర్ జడ శ్రీనివాస్‌యాదవ్,



పేరబోయిన అశోక్‌యాదవ్, జక్కుల శ్రీనివాస్‌యాదవ్, గుండెబోయిన వెంకన్నయాదవ్, జానపాటి లింగయ్యయాదవ్, జక్కుల రమణయాదవ్, యల్లావుల వీరబాబుయాదవ్ పాల్గొన్నారు.

## టిటిడి పాలక మండలి సభ్యులుగా రాంరెడ్డి నియామకం గర్వకారణం

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 28 ప్రభాతవార్త*

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యుడిగా హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సామలు రాంరెడ్డి నియామకం హుజూర్‌నగర్ ప్రాంతానికి అలాగే హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్‌కు గర్వకారణమని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్, జూనియర్‌సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్‌లు అన్నారు. సోమవారం కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాముల రాంరెడ్డికి ఏర్పాటు చేసిన ఘన ఆత్మీయ సత్కార కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. భక్తుల మనోభావాలు ాయపడకుండా ఉన్నతమైన సేవలను అందిస్తూభగవంతుని ఆశీస్సు లు పొందాలని వారు ఆకాంక్షించారు. అనంతరం శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. బార్



అసోసియేషన్ అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ ్యలు, ఏజీపిలు, ఏపిపిలు, న్యాయశాఖ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్య వ్యతిరేక విధానాలపై పోరాటం

**-సెప్టెంబర్ 2, 3, 4 తేదీలలో ఎస్ఎఫ్ఐ 44వ జిల్లా మహాసభలు**

*నల్లగొండటౌన్ ఆగస్ట్ 28 ప్రభాతవార్త*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విదా ్య వ ్యతిరేక విధానాలపై విద్యారంగంలో ఎదురవుతున్న సమస్యలు, సవాళ్లపై చర్చించి భవిష్యత్‌లో ఈ ప్రభుత్వాలపై పోరాటం నిర్వహిస్తామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సెప్టెంబర్ 2, 3, 4 తేదీలలో హాలియాలో నిర్వహించే ఎస్ఎఫ్ఐ 44వ మహాసభల పోస్టర్లను సోమవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ ్యభవన్‌లో ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యారంగానికి మతోన్మాద భావాలు జొప్పిస్తూ దేశ విశ్వవిద్యాలయంలో అభ్యుదయ భావజాలంపై దాడులు పెంచుతుందని మండిపడ్డారు. శాస్త్రీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులకు పుక్కిట పురాణాలు వల్లించి వారి మెదడులను మొద్దుపరిచే విదానాలుఅవలంబిస్తుందని విమర్శించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రా ష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విద్య ప్రైవేటీకరణను ప్రోత్స హిస్తూ బడుగు, బలహీన వర్గాలకు అందని ద్రాక్షగా చేస్తుందని పేర్కొన్నారు. పెండింగ్‌లో సుమారు రూ.5,177 కోట్ల స్కాలర్‌షిప్‌ల బకాయిలు విడుదల చేయకుండా కాలయాపనచేస్తు ఒదన్నారు. ఈ తరుణంలో విద్యారంగంలో మతోన్మాద భావాలకు వ్యతిరేకంగా శాస్త్రీయ విద్యావిదానం కొరకు నిరంతరం పోరాడుతూ విద్యార్థులను సమీకరిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై నిత్యం ఉద ్యమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. సమరశీల పోరాటాలను సిద్ధం చేయడానికి 44వ నల్లగొండ జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, లక్ష్మణ్, సైదానాయక్, కోరె రమేష్, రవిశంకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి సంస్థ జిల్లా అధ్యక్షునిగా చందుపట్ల సుజిత్‌రావు

*భువనగిరి ప్రభాతవార్త:*

భారత జాగృతి యాదాద్రి భువనగిరి జిల్లా నూతన అధ్యక్షుడిగా చందుపట్ల సుజిత్‌రావును నియమిస్తూ జాగృతి సంస్థ వ్యవస్థకు అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. చందుపట్ల సుజిత్‌రావు మలిదశ ఉద్యమకారుడు జాగృతిలో మొదటి నుంచి పనిచేస్తున్న తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పనిచేశారు. ఈ సందర్భంగా చందుపట్ల సుజీత్ మాట్లాడుతూ.. తను చేసిన సేవలను గుర్తించి ఈ బాధ్యతను అప్పజెప్పడం సంతోషంగా ఉందన్నారు. అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, రాజీవ్ సాగర్, నవీనాచాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సోమవారం



హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ కవిత ఇంటికి వెళ్లి సుజిత్‌రావు జాతి కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## హుజూర్ నగర్ వార్త



## చేప పిల్లలను చెరువులో వదిలిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

*భువనగిరి ప్రభాతవార్త:*



భువనగిరి మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చేప పిల్లలను భువనగిరి పెద్ద చెరువులో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి వదిలారు. మత్స్యశాఖ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన చేప పిల్లలను చెరువులో వదిలే కార్యక్రమం జిల్లా మత్స శాఖ పెద్ద చెరువు కట్ట మీద చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగి విచ్చేసిన ఎమ్మెల్యే చేపల పిల్లలను వదిలిన అనంతరం మాట్లాడుతూ.. చెరువుల మీద ఆధారపడి జీవించే గంగ పుత్రులు ముదిరాజులు ఇతరుల చేప పిల్లల అభివృద్ధితో వారి జీవన స్థితిగతులు మారుతాయని అన్నారు. ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా జాలర్లకు అనేక పథకాలను చేపట్టి వారి అభివృద్ధికి శ్రీకారం చుట్టారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారం చేపట్టిన ఎనిమిదేళ్ల కాలంలో అనేక పథకాల ద్వారా అన్ని కుల వృత్తుల వారు అన్ని రకాలుగా అభివృద్ధి సాధించాలని ప్రభుత్వం కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి రాజారామ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, మున్సి పల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, ఎంపీపీ నిర్మల, చింతల కృష్ణయ్య, సత్తి రవి నాయక్, నరేష్, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భక్తి శ్రద్ధలతో శతకోటి హరే రామ నామ జపం

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం రాత్రి శతకోటి హరే రామ నామ సంకీర్తన కార్యక్రమం సామూహికంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండు రంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలో ఉదయం శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అదరాసు శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. 7 గంటలకు ప్రారంభం అయిన ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసే తీర్థ ప్రసాదాలను అంజేశారు. దాత నాళ్ళ శేఖర్ మిఠాయి పంపిణీ చేశారు. ప్రసాద దాత రాజాపేటకు చెందిన ఊట్కూరి శ్రీనివాసులు, కుటుంబ సభ్యులు అందజేయగా భజన మండలి తరపున దాతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. 60 మందికి పైగా భక్తులు భజనలో పాల్గొన్నారు.

# పోలీస్ కాల్పుల్లో మరణించిన అమరులకు నివాళులు

తుంగతుర్తి 28 (ప్రభాతవార్త)

తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా చేపట్టిన నిరసన ర్యాలీలో బషీర్‌బాగ్‌లో జరిగిన కాల్పుల్లో మరణించిన విద్యుత్ అమరవీరులకు నివాళులర్పిస్తూ తుంగతుర్తి మండల కేంద్రంలో సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు మాట్లాడుతూ ఆనాడు నూతనంగా తెచ్చిన విద్యుత్ సంస్కరణలను వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు చేపట్టిన ఆందోళన కార్యక్రమాల్లో చంద్రబాబు నాయుడు పోలీసులచే జరిపిన కాల్పుల్లో ముగ్గురు అమరులైనారని వారి మరణం వృధా కాదని వారి ఆశల కోసం ముందుకు పోతామని అన్నారు. నేటికి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చి ప్రైవేట్ పరం చేయడం జరుగుతుందని దీని వల్ల రైతాంగం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వెంటనే ప్రభుత్వం నూతనంగా వచ్చే విద్యుత్ బిల్లును విరమించుకోవాలని అన్నారు. ఇప్పటికే దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు పెట్రోల్, డీజిల్ ధరలు గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసి కార్పొరేట్ సంస్థలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేస్తుందని అన్నారు. ప్రజా వ్యతిరేక



విధానాలను నిరసిస్తూ రేపు ఒకటి నుంచి ఏడు వరకు జరిగే నిరసన కార్యక్రమంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఎండగడతామని దీనికి ప్రజలు సంపూర్ణమైన మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి తాటి విజయమ్మ, మేడే ప్రభాకర్, రమేష్, నాగమ్మ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని రాస్తారోకో ధర్నా

## -ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘం నాయకులు అరెస్ట్

భువనగిరి (ప్రభాతవార్త):

భువనగిరిలో విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న 6వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ సంగాల ఆధ్వర్యంలో వందలాది మంది విద్యార్థులు రాస్తారోకో ధర్నా నిర్వహించారు. సంఘాల నాయకులను అరెస్టు చేయడంతో కొద్దిసేపు ఉద్రిక్తంగా మారింది. బీసీ విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్, సోషలిస్ట్ రాష్ట్ర నాయకుడు కూరెళ్ల మహేష్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజులు ఇవ్వకుండా విద్యకు దూరం చేస్తుంది. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. స్కైవర్లకు, ఫ్లైఓవర్లకు మిషన్ భగీరథ మిషన్ కాకతీయులకు లక్షలకోట్లు ఉంటాయని, కానీ విద్యార్థులకు ఇస్తానందుకు డబ్బులు లేవని చేతులు దులుపుకుంటుందని, ప్రభుత్వం సంక్షేమ హాస్టలకు సొంత భవనాలు లేవని, అనేక సమస్యలతో హాస్టల్



విద్యార్థులు సతమతమవుతున్న ప్రభుత్వం పట్టించుకోక నిర్లక్ష్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం కార్యదర్శి బైరు మణికంఠ గౌడ్, జిల్లా అధ్యక్షుడు గుండెబోయిన శంకర్, బాలాజీ నాయక్, ఈర్లపల్లి వెంకటేష్, మల్లేష్, సాగర్, రాజ్‌కుమార్, సుమలత, విఘ్నేశ్వరి, శ్రీలత, వనిత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలను పరిష్కరించండి

నార్కట్‌పల్లి, ఆగస్టు 27 (ప్రభాతవార్త



మండలంలోని అమ్మనబోలు గ్రామ విద్యార్థులు, యువకులకు మోత్కూరు నుండి నల్లగొండ వెళ్ళే ఆర్టీసి బస్సు సకాలంలో రావట్లేదని, అధికరులతో మాట్లాడి తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ విద్యార్థులు చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య దృష్టికి తమ సమస్యను తీసుకువెళ్ళి పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానని ఆయన విద్యార్థులకు భరోసా కల్పించారు.

# సమస్యలను తీర్చాలంటూ ఆఫీసు ముందు ధర్నా

నార్కట్‌పల్లి, ఆగస్టు 28 (ప్రభాతవార్త

తరచుగా విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలగడంతో గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకోడానికి , సమస్యలను వివరించడానికి విద్యుత్ కార్యాలయాన్ని సంప్రదించడానికి ప్రయత్నించినా అక్కడ ఎవరూ తమ ఫోన్లకు సమాధానం ఇవ్వడంలేదని ఏఈకి ఫిర్యాదు చేసినా స్పందన రాకపోవడంతో గ్రామస్థులంతా విద్యుత్ కార్యాలయం ముందు ధర్నాకు దిగినా ఎటువంటి స్పందన లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అవసరమైన మేర విద్యుత్ కొత విధించైనా లైన్లను పునర్నరించి సరఫరాను నిరంతరాయంగా కొనసాగించాలని వారు విజ్ఞప్తి చేశారు.



# డయల్ యువర్ డిఎమ్

నార్కట్‌పల్లి, ఆగస్టు 27 (ప్రభాతవార్త

నార్కట్‌పల్లి బస్‌డిపో పరిసర ప్రాంతాల ప్రజలు ఆర్‌టిసి సర్వీసులపై తమకు ఉన్న సమస్యలు, సందేహాలు, సలహాలు అందజేయడానికి డిపో మేనేజర్‌తో డయల్ యేవర్ డిఎమ్ కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకోవాలని డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు చరవాణి సంఖ్య 9959226309 కు డయల్ చేసి డిఎమ్‌తో నేరుగా మాట్లాడాలని కోరారు.

# బస్సుల సంఖ్యను పెంచాలి

నార్కట్‌పల్లి, ఆగస్టు 27 (ప్రభాతవార్త



వివిధ ప్రాంతాల నుండి నార్కట్‌పల్లికి, నార్కట్‌పల్లి నుండి వివిధ గ్రామలకు వెళ్ళే బస్సు సర్వీసుల సంఖ్యను పెంచి విద్యార్థులకు, గ్రామస్థులకు వెలుసుబాటుగా ఉంటుందని, వెంటనే ఇదివరకులాగా సెటిల్ బస్సులను అందుబాటులోకి తేవాలని కోరుతూ నార్కట్‌పల్లి డిపో మేనేజర్ ఎమ్. వెంకమ్మ గారికి సమాచార హక్కు కార్యకర్తలు ఎండి. షబ్బీర్ హుస్సేన్, అద్దంకి శ్రీశైలం చారిలు వినతి పత్రాన్ని అందించారు. నల్లగొండ, హైదరాబాదులనుండి వచ్చే బస్సులు వేళకు రాకపోవడంతో ఆయా ప్రాంతాలకు వెళ్ళే విద్యార్థులు, వృద్ధులు, చిన్నారులకు ఇబ్బందులు ఎదురవడంతో పాటు సమయానికి చేరుకోలేకపోతున్నాయని దంతో ప్రజలు అనేక విధాలుగా సమస్యను ఎదుర్కొంటున్నారు కావున వెంటనే డిపో నుండి నల్లగొండ, మరియు వివిధ గ్రామాలకు వెళ్ళే బస్సులను పెంచాలని కోరారు.

## తుంగతుర్తి




# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



నూతనకల్ 28 (ప్రభాతవార్త

ఇటీవల మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన గాజుల వీరయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదేశాల అనుసారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి క్వింటా బియ్యాన్ని ఆర్థికసాయంగా ఆ కుటుంబానికి తుంగతుర్తి మార్కెట్ డైరెక్టర్ గాజుల తిరుమల్‌రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నరేష్, దేవమ్మ, రమేష్, వెంకటేశ్వర్‌రావు, కమలమ్మ, బాబురావు, వెంకన్న, భద్రయ్య, జానయ్య, సుదర్శన్, లింగయ్య, గంగయ్య, మల్లయ్య, చిరంజీవి, హుస్సేన్, దేవయ్య, వెంకన్న, చంద్రయ్య, రమణ, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# తోటి స్నేహితుడికి ఆర్థిక సహాయం

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండలం బొందుగుల గ్రామానికి చెందిన కొత్తోజు నరేష్ తండ్రి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా 2010 పదవ తరగతి బ్యాచ్ తోటి స్నేహితులు వారి కుటుంబాన్ని సోమవారం పరామర్శించి, ఆర్థిక సహాయంగా రూ.10వేలు నగదును తోటి స్నేహితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజం నగేష్, బాల్ద మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల పెన్షన్ పెంపు పట్ల సీఎంకు చాలా లబ్ధిదారుల కృతజ్ఞతలు

రాజాపేట (ప్రభాతవార్త):



పెన్షన్ పెంచడం వలన దివ్యాంగులు సంతోషంగా సోమవారం జాల గ్రామానికి చెందిన లబ్ధిదారులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ధన్యవాదాలు తెలిపి, ఆనందం వ్యక్తం చేశారు. అంతకుముందు జాల గ్రామపంచాయతీలో సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# అపోహలు నమ్మొద్దు..

## మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి నేనే: చలమల



మర్రిగూడ, ఆగస్టు 28 ప్రభాతవార్త
మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తానేనని, సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో చేపట్టిన ప్రజా చైతన్యయాత్ర 85 గ్రామాల్లో పూర్తి అయిందని ప్రజలు కాంగ్రెస్ పార్టీని రాష్ట్ర వ్యాప్తంగా గెలిపించుకోవడానికి పూర్తి స్థాయిలో మద్దతునిస్తున్నారన్నారు. పేదల సంక్షేమాన్ని అమలు చేయడంలో కాంగ్రెస్ను మించి ఇతర పార్టీలు పనిచేయలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళల విన్నపం మేరకు గ్రామాల్లో బెల్టుషాపులను మూసివేయనున్నట్లు తెలిపారు. రైతుబంధును కౌలు రైతులకు కూడా వర్తింపజేయనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక వైఖరిని ఖండించారు. మునుగోడు ఉప ఎన్నికల నుండి అధిష్ఠానం గురుతర బాధ్యతను నెరవేర్చుకుంటూ మునిగి పోతున్న మునుగోడు కాంగ్రెస్ను తాను కాపాడే ప్రయత్నం చేస్తున్నానన్నారు. అందు కోసం అధిష్ఠానం పూర్తిగా మునుగోడు అభ్యర్థిగా తనకే సీటు కేటాయించనున్నట్లు తెలిపారు. సీనియర్ నాయకులు నర్సింహ రెడ్డి, రఘునందన్రెడ్డి, బన్సీలాల్, భిక్షం తదితరులు ఉన్నారు.

# కేసీఆర్ పరిపాలనాదక్షతతోనే తెలంగాణ నెంబర్వన్

### శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి



చిట్యాల రూరల్, ఆగస్టు 28 ప్రభాతవార్త
సీఎం కెసిఆర్ పాలనా దక్షతతో తొమ్మిదిన్నరేళ్లలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి దేశంలోనే నెంబర్వన్గా నిలిచిందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడీ కేంద్రం 1, 2 భవనాల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. వెంబాయి గ్రామంలో రూ. 10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, రూ. 3 లక్షలతో నిర్మించనున్న బస్షెల్టర్ నిర్మాణ పనులకు, ఎలికట్టె గ్రామంలో రూ. 15 లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయితీ భవన నిర్మాణ పనులకు, నేరడ గ్రామ పరిధిలోని గాదిరెడ్డిపల్లిలో రూ. 10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి సోమవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్రెడ్డి మాట్లాడుతూ ఇటీవల రాజస్థాన్లో జరిగిన ఆలిండియా స్పీకర్సు, శాసనమండలి చైర్మన్ల సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో జనరంజక పాలన సంక్షేమ పథకాల అమలు ఎలా సాధ్యమవుతుందని ఇతర రాష్ట్రాల వారు అడగడంతో తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి తాను వివరించడంతో మిగతా రాష్ట్రాల వారు ఆశ్చర్యానికి గురైనట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలను కాపీ చేసి అమలు చేస్తుందన్నారు. 44 లక్షల మందికి ఆసరా పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, ఆసరా ఫించన్ల కోసమే రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ. 971 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. పేద విద్యార్థుల కోసం 1006 రెసిడెన్షియల్ స్కూళ్లను నడుపుతూ మెరుగైన విద్యను అందిస్తున్న ఘనత సీఎం కెసిఆర్కే దక్కిందన్నారు. అభివృద్ధిపథంలో పయనిస్తున్న తెలంగాణ రాష్ట్రం సంపూర్ణంగా అభివృద్ధి చెందాలన్నా, ప్రస్తుత రాష్ట్రంలో అమలవుతున్న పథకాలన్నీ కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో మూడవసారి బిఆర్ఎస్ పార్టీని ఆదరించి ముఖ్యమంత్రిగా కెసిఆర్, ఎమ్మెల్యేగా చిరుమర్తిని గెలిపించుకోవాలన్నారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో వ్యవసాయం దండగలా మారగా టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వ్యవసాయాన్ని పండుగలా మార్చిన ఘనత సీఎం కెసిఆర్కే దక్కిందన్నారు. రైతుభీమా, రైతుబంధు, దళిత బంధు, ఆసరా ఫించన్లు, కుల వృత్తులకు ప్రోత్సాహం, తదితర పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు ఏదో రూపంలో అందుతున్నాయని, అలాంటి బిఆర్ఎస్ పార్టీని మర్చిపోకుండా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్రెడ్డి, గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్రెడ్డి, ఎంపిపి కొలను సునీత వెంకటేష్గౌడ్, వైస్ ఎంపిపి మర్ల అలివేలు రాంరెడ్డి, జడ్పీటీసి సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, సర్పంచ్లు కంచర్ల శ్రీనివాస్రెడ్డి, అద్దెల లింగారెడ్డి, ఉయ్యాల సత్తయ్యగౌడ్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్యయాదవ్, ఎంపిటిసి గోలనుకొండ దశరథ, ఎంపీవో పద్మ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, ప్రధాన కార్యదర్శి కర్నాటి మల్లారెడ్డి, ఉరుమడ్ల గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజు, మాజీ ఎంపిటిసి జనగాం నర్సింహగౌడ్, నాయకులు రాచకొండ కిష్టయ్య, ఉయ్యాల కృష్ణయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 50 వేల మెజార్టీ తగ్గితే రాజకీయాల నుండి తప్పుకుంటా

### తెలంగాణలో 70 సీట్లు గెలవబోతున్నాం



కోదాడ రూరల్, ఆగస్టు 28 ప్రభాతవార్త
రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి 50 వేలకు పైగా మెజార్టీ వస్తుందని, రాని పక్షంలో తాము శాశ్వతంగా రాజకీయాల నుండి తప్పుకుంటామని నల్లగొండ ఎంపి, టిపిసిసి మాజీ అధ్యక్షుడు నలమాద ఉత్తమ్కుమార్రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్హాల్లో నిర్వహించిన కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల విద్యార్థి యువజన గర్జనలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు పరీక్షా సమయం ఆసన్నమైందన్నారు. 30 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్న తాను ఇలాంటి అరాచక వ్యవస్థను ఎన్నడూ చూడలేదన్నారు. ప్రభుత్వం, పాలకులు సిగ్గు శరాన్ని వదిలి ప్రజలను పలు విధాలుగా దోచుకుంటూ తిరిగి ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆయన విమర్శించారు. కోదాడలో ఎమ్మార్వో, ఎంపిడివో, సబ్స్టేషన్లు తదితర ప్రభుత్వ కార్యాలయాలు తన హయాంలోనే నిర్మించామన్నారు. ప్రస్తుతం అధికార అహంభావంతో వ్యవహరిస్తున్న నాయకులను, అధికారులను తాము అధికారంలోకి వచ్చిన తరువాత వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ అధికారంలోకి వచ్చిన తెలంగాణ ప్రభుత్వం ఉపాధి కల్పనలో పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో 40 లక్షలకు పైగా నిరుద్యోగులు ఉన్నారని, అందులో 25 లక్షల మంది టిఎస్పిఎస్సి వద్ద రిజిస్ట్రేషన్ చేసుకుని ఉన్నారన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగ భృతి ఇస్తానన్న ప్రభుత్వం నేటికీ ఒక్క రూపాయి కూడా నిరుద్యోగులకు చెల్లించలేదన్నారు. అధికారం చేపట్టిన నాటి నుండి రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీ ఉన్నప్పటికీ నేటి వరకు వరకు పదేళ్ల పాలనలో కొన్నింటిని కూడా భర్తీ చేయలేకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. నోటిఫికేషన్లను జారీ చేసిన కొన్ని ఉద్యోగాలకు సైతం అధికార పార్టీ నాయకులు, అధికారులు కలిసి పేపర్ లీకేజీ పేరుపై అవినీతికి పాల్పడ్డారన్నారు. తెలంగాణలోని 11 యూనివర్సిటీలలో నేటి వరకు ఖాళీగా ఉన్న రెండు వేల పోస్టులను భర్తీ చేయలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 70కు పైగా సీట్లు సాధించి అధికారంలోకి రానుందని ఆయన జోస్యం చెప్పారు. తాము అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు నెలకు రూ. 4 వేల చొప్పున నిరుద్యోగ భృతి చెల్లిస్తామన్నారు. ఉద్యోగ క్యాలెండర్ను విడుదల చేస్తామని, ప్రైవేట్ కంపెనీల్లో స్థానికులకు 75 శాతం ఉద్యోగాలను కల్పించేలా ప్రయత్నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, ఎన్ఎస్యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్, శివసేనారెడ్డి, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంగవీటి రామారావు, పార సీతయ్య, వర్రప్రసాద్రెడ్డి, బషీర్, రెండు నియోజకవర్గాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సభా కార్యక్రమానికి ముందు పట్టణంలో రంగా థియేటర్ నుండి సభా వేదిక వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.




## మాంసాహార మార్కెట్ను ఏర్పాటు చేయాలి



నల్లగొండ అర్బన్, ఆగస్టు 28 ప్రభాతవార్త
నల్లగొండ పట్టణంలో మాంసాహారం మార్కెట్ను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కటిక వ్యాపారస్తులను ఆదుకోవాలని నల్లగొండ పట్టణ మీట్ మర్చంట్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు ఎండి గౌస్, ఉపాధ్యక్షులు గోగికర్ శంకర్లు కోరారు. సోమవారం పట్టణంలోని ప్రకాశం బజార్లో నల్లగొండ పట్టణ మీట్ అసోసియేషన్ పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ పట్టణ మీట్ మటన్ దుకాణాల ఏర్పాటుకు ఎమ్మెల్యే, మున్సిపల్ కమీషనర్ చొరవ చూపాలని కోరారు. ప్రకాశం బజార్లో మీట్ కార్యాలయ భవనాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వం నుండి ప్రోత్సాహం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇలియాస్, షానూర్బాబు, అనిల్కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నీ వెంటే మేమున్నామంటూ గ్రామస్తుల భరోసా



మర్రిగూడ, ఆగస్టు 28 ప్రభాతవార్త
మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి చలమల కృష్ణారెడ్డి చేపట్టిన ప్రజా చైతన్యయాత్ర సోమవారం మండలంలోని దామెరభీమనపల్లి, వట్టిపల్లి, భట్లపల్లి, మర్రిగూడ, రాజపేట తండాలలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు భారీగా తరలివచ్చి నీ వెంటే మేమున్నామంటూ భరోసా ఇచ్చారు. అనంతరం చలమల కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో రేషన్ దుకాణాల నుండి తొమ్మిది రకాల వస్తువులను ప్రజలకు అందించేవారని, బిఆర్ఎస్ పాలనలో కేవలం బియ్యం మాత్రమే పంపిణీ చేస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిరుద్యోగ సమస్యను పూర్తి స్థాయిలో తీర్చనున్నట్లు తెలిపారు. అదే విధంగా బిఆర్ఎస్ నాయకులు పేదల సంక్షేమాన్ని ఎన్నడో విస్మరించారని ఆరోపించారు. ఏది ఏమైనా ప్రతి గ్రామం నుండి భారీగా తరలివచ్చి నీరాజనపాలను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల నుండి పూర్తి స్థాయిలో పాల్గొన్నారు.

## ఓటర్ అవగాహనపై బైక్ ర్యాలీ

కోదాడ టౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త
ఓటర్ అవగాహన కోసం నేడు కోదాడ పట్టణంలో 1000 మంది ప్రభుత్వ ఉద్యోగులతో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కోదాడ సూర్యానారాయణ తెలిపారు. ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక సన ఇంజనీరింగ్ కళాశాల నుండి విష్ణురామ్ సినిమా థియేటర్ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## సూర్యాపేటలో మొదటి అవినీతిపరుడు జగదీష్రెడ్డి

సూర్యాపేట రూరల్, ఆగస్టు 28 ప్రభాతవార్త
సూర్యాపేటలో మొట్టమొదటి అవినీతివరుడు మంత్రి జగదీశ్వర్రెడ్డి అని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు ఆరోపించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి జగదీష్రెడ్డి సూర్యాపేట నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత సూర్యాపేటలో రౌడీయిజం పెరిగిందన్నారు. ఖమ్మం – సూర్యాపేట జాతీయ రహదారి వెంట ఉన్న భూములను మంత్రి జగదీష్రెడ్డి అండదండలతో స్థానిక జడ్పీటీసి కొనుగోలు చేసి రైతులకు డబ్బులివ్వకుండా తిరిగి రైతులపైనే పోలీసుల అండదండలతో కేసులు పెడుతున్నారని విమర్శించారు. మంత్రి జగదీష్రెడ్డి అతని అనుచరులు చేసిన అన్యాయాలను బాధితుల తరపున బిజెపి పోరాడుతుందన్నారు. సూర్యాపేట ప్రజలు ఇకనైనా ఆలోచన చేసి వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు.

# దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న తెలంగాణ ప్రభుత్వం

కోదాడ రూరల్, ఆగస్టు 28 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. స్థానిక మేళ్లచెరువు కాశీనాథం ఫంక్షన్ హాల్‌లో శారీరక వికలాంగులకు అలింకో సంస్థ ద్వారా వికలాంగుల పర్సంటేజిని గుర్తించి త్వరలో వారికి ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లను అందించుటకు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. త్వరలో వికలాంగులందరికీ ఎలక్ట్రికల్ బ్యాటరీ ట్రై సైకిళ్లను అందజేస్తామని తెలిపారు. వికలాంగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఉపయోగించుకుని ఆత్మగౌరవంతో



జీవించాలన్నారు. దివ్యాంగులకు రూ. 3016 నుండి రూ. 4016 ఫించన్ పెంపు చేసినట్లు తెలిపారు. భారత దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఫించన్ రూ. 4016 పెంచాలనే ఆలోచన చేయలేదన్నారు. సీఎం కెసిఆర్ ఏ సంక్షేమ కార్యక్రమం అమలు చేసినా అందులో రాజకీయ కోణం ఆలోచన చేయలేదన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపిపి చింతా కవితా రాధారెడ్డి, యాతాకుల జ్యోతి మధుబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, అన్ని మండలాల ఎంపీడీవోలు, సీడీపీవోలు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతి నిధులు, పట్టణ కౌన్సిలర్లు, టిఆర్‌ఎస్ పార్టీ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

# కులవృత్తులకు పెద్ద పీట వేసిన బిఆర్‌ఎస్ ప్రభుత్వం

కోదాడ రూరల్, ఆగస్టు 28 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ కులవృత్తులకు పెద్ద పీట వేశారని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం వెనుక రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ధోభి ఘాట్ నిర్మాణ పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రాచుర్యం కోల్పోయిన కుల వృత్తుల వారిని ఆర్థికంగా ప్రోత్సహిస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కుల వృత్తులు నిర్వహించే వారు ఆత్మగౌరవంతో బతికేందుకు సబ్సిడీ రుణాలు, కుల వృత్తులకు సంబంధించిన పని ముట్లు, మార్కెటింగ్ సౌకర్యాలకు బ్యాంకు రుణాలు అందజేస్తు న్నట్లు తెలిపారు. రజకుల జీవనోపాధి పెంచేందుకు ఇస్త్రీ పెట్టెలు, ధోభిఘాట్‌లు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వారి జీవన ప్రమాణాలు పెరిగేందుకు కృషి చేస్తుందన్నారు. అన్ని కులాల కులవృత్తుల ప్రజలకు తోడుగా ఉంటున్న సీఎం కెసిఆర్ సబ్బండ వర్గాల పక్షపాతి అని కొనియాడారు. రజకులు ధోభిఘాట్‌లను సద్వినియోగం చేసుకుని కులవృత్తిలో ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా రజక



కులస్తులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, టిఆర్‌ఎస్ పార్టీ నాయ కులు, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 13వ రోజుకు చేరిన సెకండ్ ఎఎన్‌ఎంల సమ్మె

నల్లగొండ అర్బన్, ఆగస్టు 28 ప్రభాతవార్త

సర్వీస్‌ను క్రమబద్ధీకరకించాలని డిమాండ్ చేస్తూ సెకండ్ ఎఎన్‌ఎంలు జిల్లా కలెక్టర్



కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 13వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా డిఎంహెచ్‌వో కార్యాలయం నుండి డిఈవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ గత 16 సంవత్స రాలుగా సెకండ్ ఎఎన్ ఎంలు నిర్విరామంగా ఆరోగ్య వంతమైన సమాజం కోసం పనిచేస్తు న్నార న్నారు. సుప్రీం కోర్టు చెప్పిన సమాన పనికి సమాన వేతనం తీర్పు సెకండ్ ఎఎన్‌ఎ ంలకు వర్తింపజేయాలన్నారు. సెకండ్ ఎఎన్‌ఎం లందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలని, నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి. వెంకన్న, లెనిన్, నర్సమ్మ, పద్మ, నాగమణి, వసంత, సులోచన, హరిత, గీతరాణి, మాధురి, నిర్మల, వెంకటమ్మ, వనజాత, సుప్రియ, వసుమతి, సైదమ్మ, ప్రేమలత, ధనలక్ష్మి, సరిత, కాంతమ్మ, రోజా, అనురాధ, ఫోజియ బేగం, అన్నపూర్ణ, శోభ, సంతోష, భాగ్య, శైలజ, కవిత, అండాలు, సరళ, సువర్ణ, సత్యమ్మ, పార్వతి, సుమతి, పద్మావతి, శోభ, రుక్సానా, సాలమ్మ, గీత, నీలవేణి, శారద, విజయలక్ష్మి, రజిత, రెహాన, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

### కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:



ప్రజావాణి కార్యక్ర మంలో స్వీకరించిన ఫిర్యాదు లను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అధి కారులను ఆదే శించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో అధనపు కలెక్టర్‌లు హేమంత్ కేశవ్‌పాటిల్, జె.శ్రీనివాస్‌లతో కలిసి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల నుండి అందిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ ఎండార్స్ చేస్తూ సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకునేందుకు ఆదేశించారు. ఫిర్యాదులు పెండింగ్‌లో ఉండకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణిలో ఎక్కువగా రెవిన్యూ, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్యశాఖ, ఎస్‌సికార్పొరేషన్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయి. ఈకార్యక్రమానికి జిల్లా అధికారులు హాజరయ్యారు.

## పోలీస్ కుటుంబాలకు ఆర్థిక భరోసా

### అడిషనల్ ఎస్పి కె.ఆర్.కె.ప్రసాద్‌రావు

### గుండెపోటుతో మరణించిన ఏఎస్‌ఐ కుటుంబానికి భద్రతా చెక్కు

ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:



నకిరేకల్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ గుండె పోటుతో మరణించిన ఏఎస్‌ఐ యస్. యాదగిరి సతీ మణి అరుణకి రూ.7,97,900లు భద్రతా చెక్కు అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని అన్నారు. చనిపోయిన పోలీస్ కుటుంబాల సంక్షేమంకోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ సూపరింటెండెంట్ దయాకర్, జూనియర్ అసిస్టెంట్ మాదవి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ పేరు మీద రూ. 100 నాణెం

# విడుదల హర్షణీయం

మునగాల, ఆగస్టు 28 ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, దివంగత నందమూరి తారక రామారావు పేరున రూ. 100 నాణెం విడుదల చేయడం చేయడం హర్షణీయమని సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా నాణెం విడుదల చేయడం అభినందనీయమన్నారు. తెలుగు వారి ఖ్యాతిని దశ దిశలా వ్యాపింపజేసిన మహనీయుడు, మహానుభావుడు ఎన్నో సంక్షేమ పథకాలతో బడుగు బలహీనవర్గాలకు రాజకీయాలను అందించి ఎందరో అణగారిన వర్గాలకు ఎన్నో పదవులను కట్టబెట్టిన గొప్ప రాజకీయవేత్త అన్నారు. నేటితరం యువతకు ఆయన ఆదర్శమన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు.

## సాగర్ ఎడమ కాలువకు వెంటనే

# నీరు విడుదల చేయాలి

మునగాల, ఆగస్టు 28 ప్రభాతవార్త



సాగర్ ఎడమ కాలువకు వెంటనే నీరు విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు దేవరం వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో సాగు నీరు లేక ఎండిపోతున్న వరి పొలాలను ఆయన రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం సీజన్‌లో రైతులు స్వంతంగా లక్షల రూపాయలు ఖర్చులు పెట్టి బోర్లు, బావుల కింద వరి సాగు చేశారన్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల వలన సాగు చేసిన వరి పొలాలు ఎండిపోయే పరిస్థితికి వచ్చాయని వర్షాలు లేని కారణంగా భూగర్భ జలాలు ఇంకిపోయి బోర్లు కూడా ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. సాగర్‌లో 480 అడుగుల నీటి మట్టం ఉన్నప్పుడే సాగుకు నీటిని విడుదల చేశారని ప్రస్తుతం సాగర్‌లో 518 అడుగుల నీటి మట్టం ఉన్నా కూడా ప్రభుత్వం ఎందుకు నీటిని విడుదల చేయడం లేదో అర్థం కాక రైతులు అయోమయపడుతున్నారన్నారు. వెంటనే నీటిని విడుదల చేసి ఎండిపోతున్న వరి పొలాలను కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం వినోద్, వేట శివాజి, అశోక్, ఉప్పుల సీతారెడ్డి, కృష్ణారెడ్డి, గడ్డం గురుమూర్తి, సిరికొండ శంకర్, మండల శేషు, సాగర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు విస్తరంగా కురవాలని

# ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

మిర్యాలగూడ క్రైం, అగస్టు 28 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని మెయిన్‌బజార్లో గల శివాలయంలో సోమవారం వరుణయాగం నిర్వహించారు. సహస్ర కలశాలతో పూజలు నిర్వహించారు. శివలింగానికి సహస్ర ఘటాబిషేకాలు చేశారు. ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ఉత్తర భారతదేశంలో వరదలతో జనాలు అల్లాడిపోతుండగా మన దగ్గర వర్షాలు లేకపోవడం దూరదృష్టకరమన్నారు. ఈ దేవుని దయతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసి ప్రాజెక్టులు నిండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుబంధుసమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ బైరం బుచ్చయ్య(సంపత్), బిఅర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, రాష్ట్ర రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), డాక్టర్ బండారు కుశలయ్య, ముక్కపాటి వెంకటేశ్వర్లు, రేపాల రమేష్, అలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.